## అధ్యాయము 23

# యెహోవా నియమించిన కాలములు

లేవీయకాండము 23లో, దేవుని దృష్టి యాజకులను ప్రభావితం చేసినంతగా ఇశ్రాయేలీయులను కూడా ప్రభావితం చేసిన ధర్మశాస్త్రము మీదినుండి మరలెను. దేవుని ప్రజలు ఆచరించవలసిన మతపరమైన వేడుకలను మరియు పరిశుద్ధ దినములను గూర్చి ఆయన మోషేకు బయలుపరచెను - "నియామకకాలములు"గా దేవుడు చెప్పిన వేడుకలు. ఈ హెచ్చరికలు ప్రజలకు తెలియజేయుట కొరకు మోషేకు ఇవ్వబడెను (23:1, 2). "అట్లు మోషే ఇశ్రాయేలీయులకు యెహోవా నియామక కాలములను తెలియ చెప్పెను" అను మాటలతో ఈ అధ్యాయము ముగించబడింది (23:44).

"ఇశ్రాయేలీయులు" - ఇశ్రాయేలీయుల యొక్క ప్రత్యేకమైన కాలములు దేవునికి ప్రతిష్ఠించబడినవనిన విషయమును యాజకులు కాకుండా సహజ ఇశ్రాయేలీయులు మాత్రమే ఎందుకు తెలిసుకోవాలి? ఎందుకనగా, వారు ఆ కాలములలో పాల్గొనవలెను! ఆ వేడుకలలో వారు ప్రత్యేకమైన అర్పణలను చేయాలి మరియు ప్రతి వేడుకకు ఎలాంటి అర్పణలు అవసరమో యాజకులకు తెలియాలి. అయితే, యాజకులు మాత్రమే కాదు దానిలో పాల్గొనేది. ఉదాహరణకు, ప్రతి ఇశ్రాయేలీయుడు విశ్రాంతి దినమున విశ్రాంతిని పాటించాలి, పర్ణశాలల పండుగ సమయములో తాత్కాలిక గృహములో ఉండాలి, మరియు ప్రాయశ్చిత్త దినమున తన్నుతాను తగ్గించుకోవాలి. గనుక, ఈ అధ్యాయములో ఇవ్వబడిన హెచ్చరికలను దేవుని ప్రజలందరు తెలుసుకోవాలి.[1]

ఉపోద్ఘాతము తరువాత ఏడు "యెహోవా నియామకకాలములను" గూర్చి హెచ్చరికలు ఇవ్వబడెను - విశ్రాంతి దినము, పస్కా, పులియని రొట్టెల పండుగ, ప్రథమ ఫలముల పండుగ (లేదా కోత లేదా వారముల[2]), శృంగధ్వనుల పండుగ, ప్రాయశ్చిత్త పండుగ, మరియు పర్ణశాలల పండుగ (లేదా ప్రత్యక్షగుడారముల లేదా పంటకూడబెట్టు పండుగ).[3]

విశ్రాంతి దినమును గూర్చి చెప్పబడిన తరువాత (23:3), మిగిలిన సంఘటనలన్నీ క్రమంగా చర్చించబడెను. సంవత్సరము యొక్క మొదటి సగభాగములో మూడు పండుగలు జరిగేవి (23:4-22), మరియు తదుపరి, మిగిలిన సగభాగములో మూడు నియామకకాలములు (అన్నియు ఏడవనెలలోనే) చర్చించబడినవి (23:23-43). 23:22లో "నేను యెహోవాను" అను దేవుని మాటలు మరియు 23:23లోని ఆరంభమాటల యొక్క పునరావృతం, అధ్యాయమును రెండుగా విభజిస్తుంది: మొదటి భాగము వసంత పండుగలను, చివరి భాగము రాలు

పండుగలను చర్చిస్తుంది.[4]

## ఉపోద్ఘాతము (23:1, 2)

**[1]మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను - [2]నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము మీరు చాటింపవలసిన యెహోవా నియామకకాలములు ఇవే; ఈ కాలములయందు మీరు పరిశుద్ధ సంఘములుగా కూడ వలెను; నా నియామకకాలములు ఇవి.**

**వచనములు 1, 2.** క్రింది ఇవ్వబడినటువంటి నియమముల యొక్క రచయితగా దేవునిని గుర్తిస్తూ అధ్యాయము ప్రారంభమౌతుంది. మిగిలిన అధ్యాయములో ఇవ్వబడిన నియమాలు **యెహోవా నియామకకాలములు** - ఆయన ప్రజలచేత ఆచరించబడు పరిశుద్ధదినములుగా దేవుడు ప్రత్యేకదినములను లేదా వేడుకలను నియమించెను. "నియామకకాలములు" అను పదసమూహము హెబ్రీ పదమైన מוֹעֵד (మోఎద్), నుండి వస్తుంది, నియామక సమయమును, స్థలమును [లేదా] సభను సూచిస్తుంది.[5] ఇది "వేడుకలుగా" (KJV), "నియామక వేడుకలుగా" (RSV), "నియామక విందులుగా" (NRSV), "నియామక కాలముగా" (REB), మరియు "గంభీర ఉత్సవములుగా" (NJB) అనువదించబడెను. ఈ పదము యొక్క అర్థము "ప్రత్యేకమైన ప్రాముఖ్యతను కలిగిన సమయము" మరియు ఇది "పరిశుద్ధ సంఘము" అను వ్యక్తీకరణములో ఉపయోగించబడెను అని John E. Hartley చెప్పాడు. "యెహోవావి" అను పదము "యెహోవాకు పండుగలు" అని (యెహోవా చేసిన వాటన్నిటిని బట్టి ఆయనకు స్తుతులు) లేదా "యెహోవా ఏర్పాటు చేసిన వేడుకలు" అని (యెహోవా ఆజ్ఞలను బట్టి వేడుకలను జరుపుకొనుట) ఆయన చెప్పి మరియు "రెండు అర్థములు . . . ఈ పదసమూహము ద్వారా తెలియపరచబడెను" అని ముగించెను.[6]

ఈ "నియామకకాలములు" దేవుని ప్రజలను **పరిశుద్ధ సా్నతకోత్సవాలుగా** ఉంటాయి. 23:2లో మరియు మిగిలిన అధ్యాయములో పది ఇంకా ఎక్కువమార్లు (23:3, 4, 7, 8, 21, 24, 27, 35, 36, 37), ఉపయోగించబడిన ఆంగ్లపదమైన convocation ("సా్నతకోత్సవము") అనునది క్రియాపదమైన "convoke" నుండి వస్తుంది, అనగా "సమావేశమునకు ఆహ్వానము" లేదా "సమావేశమునకు కారణము." గనుక "సా్నతకోత్సవము" "సమావేశమునకు ఆహ్వానమును" సూచిస్తుంది. ఇక్కడ ఇవ్వబడిన నిబంధనలు, ఇశ్రాయేలీయులు దేవునిని ఆరాధించుటకు కూడుకొను సంఘటనలను (వేడుకలను) సూచిస్తుంది.

ఈ అధ్యాయములో చర్చించబడిన ఏడు "నియామకకాలములకు" మూడు లక్షణాలు ఉన్నాయి: (1) ప్రతిదానిలో "ఒక పరిశుద్ధ సా్నతకోత్సవము" ఉంది - ఆరాధన కొరకు దేవుని ప్రజలు సమావేశమగుట. (2) ప్రతిదీ కూడా పరిశుద్ధ స్థలములో బలిని కోరుతుంది (23:8, 16-20, 25, 27, 36, 37). (వివిధ సందర్భములలో అర్పించుబలుల జాబితా కొరకు, సంఖ్యాకాండము 28; 29

చూడండి.) వచనము 37a, "యెహోవాకు హోమ ద్రవ్యమునేమి దహనబలి ద్రవ్యము నేమి నైవేద్యమునేమి బలినేమి పానీ యార్పణముల నేమి అర్పించుటకై పరిశుద్ధ సంఘపు దినములుగా మీరు చాటింపవలసిన యెహోవా నియామక కాలములు ఇవి" అని చెప్తుంది. (3) ఇశ్రాయేలీయులు తప్పనిసరిగా కనీసము ఒక్కరోజు విశ్రాంతి తీసుకోనవలసినట్లు ప్రతిదీ (నియామకకాలములు) చెప్తున్నాయి (23:3, 7, 8, 21, 25, 28, 30, 31, 32, 35, 36, 39).

## విశ్రాంతి దినము (23:3)

**3 ఆరు దినములు పనిచేయవలెను; వారము వారము ఏడవ దినము విశ్రాంతి దినము; అది పరిశుద్ధసంఘపు దినము. అందులో మీరు ఏ పనియైనను చేయకూడదు. మీ సమస్త నివాసములయందు అది యెహోవా నియమించిన విశ్రాంతిదినము.**

"నియామకకాలముల" జాబితా ఇశ్రాయేలీయుల జీవితమునకు ఆధారమైనదానితో మొదలౌతుంది: విశ్రాంతి దినము.

**వచనము 3. విశ్రాంతి దినము** ఇతర పరిశుద్ధ దినములకంటే ముందు చెప్పబడింది ఎందుకనగా అది దేవుని ప్రత్యేకపరచిన మొదటి ప్రత్యేకమైన, దినము, ఇది పది ఆజ్ఞలలోని నాలుగవ ఆజ్ఞ యొక్క అంశముగా ఉంది (నిర్గమకాండము 20:8-11; ద్వితీ. 5:12-15). ఈ దినమును గూర్చినటువంటి నియమాలు పాటించవలసిన ఇతర నియామకకాలములలో తరువాత చేర్చబడినవి.

ధర్మశాస్త్రము యొక్క పునరావృతంలో, యెహోవా ఐదు ప్రాముఖ్యమైన వివరణలను ఒత్తి చెప్పెను, (1) విశ్రాంతి దినము **ఏడవ దినమున** (శనివారము) ఆచరించాలి. (2) అది **పరిపూర్ణంగా విశ్రాంతి తీసుకొనవలసిన** దినము, ఇశ్రాయేలీయులు **ఏ పనియైనను చేయకూడని** దినము. (3) విశ్రాంతి దినము **పరిశుద్ధసంఘపు** దినము. స్పష్టముగా, ఆ దినమున దేవుని ప్రజలు బహుశా ధ్యానించుటకు మరియు ఆరాధించుటకు సమావేశమవ్వాలి. (4) విశ్రాంతి దినమును ఆచరించాలి లేదా **యెహోవాకు** ప్రతిష్ఠించాలి. (5) **మీ సమస్త నివాసములయందు** దానిని ఆచరించాలి; ప్రతి ఇశ్రాయేలీయుడి కుటుంబముఇంటివద్ద విశ్రాంతి దినమును ఆచరించుటకు కనిపెట్టుకొనియుండాలి.

క్రైస్తవులు మోషే ధర్మశాస్త్ర ఆధీనములో లేరుగనుక, మనము విశ్రాంతి దినమును ఆచరించవలసిన అవసరతలేదు. బదులుగా, వారము యొక్క మొదటి దినమున మనము ఆరాధించాలి (అపొ. 20:7; 1 కొరింథీ. 16:2), క్రీస్తు పునరుత్థాన దినము (మత్తయి 28:1; మార్కు 16:2). అది "ప్రభువు దినము" (ప్రకటన 1:10).

## పస్కా మరియు పులియని రొట్టెల పండుగ (23:4-8)

**4 ఇవి యెహోవా నియామకకాలములు, నియమించిన కాలములనుబట్టి మీరు**

**చాటింపవలసిన పరిశుద్ధసంఘపు దినములు ఇవి. [5]మొదటి నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు యెహోవా పస్కాపండుగ జరుగును. [6]ఆ నెల పదునయిదవ దినమున యెహోవాకు పొంగని రొట్టెల పండుగ జరుగును; ఏడు దినములు మీరు పొంగని వాటినే తినవలెను [7]మొదటి దినమున మీరు పరిశుద్ధ సంఘముగా కూడవలెను. అందులో మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. [8]ఏడు దినములు మీరు యెహోవాకు హోమార్పణము చేయవలెను. ఏడవ దినమున పరిశుద్ధసంఘముగా కూడవలెను. అందులో మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదని వారితో చెప్పుము.**

విశ్రాంతి దినము వాస్తవానికి వారపు విశ్రాంతి దినము. విశ్రాంతి దినమును ఆచరించవలసిన విషయమును గూర్చి ఆయన ప్రజలను జ్ఞాపకము చేసిన తరువాత, యెహోవా, శాసనములోని ప్రధానమైన అంశము వైపు దృష్టిపెట్టెను: ఇశ్రాయేలీయులచే ఆచరించబడవలసిన యేడాది పండుగలు.

**వచనము 4. యెహోవా** మరల ఆయన ఉద్దేశమును తెలియపరచెను: ఆయన ప్రజలకు తెలియజేయు **చాటించవలసిన** మరియు ఆచరించవలసిన **పరిశుద్ధసంఘపు దినములు.** "చాటించవలసిన" అను పద ప్రయోగము, ఈ అధ్యాయములోని మాటలు రాజ్యమంతటిని గూర్చి చెప్పబడినను, యాజకుల కొరకు ఒక ప్రత్యేకమైన సందేశమును తెలియజేస్తుందని సూచిస్తుంది. ప్రతి నియామకకాలములు సంభవించినప్పుడు, వారు "చాటించాలి" లేదా ప్రకటించాలి.

23:2లో కనుగొనబడిన ఉపోద్ఘాత పదములను ఈ వచనము పునరావృతం చేస్తుంది, సందర్భములో చర్చించబడిన మిగిలిన వేడుకలకు సమాంతరంగా ఉందని చెప్పుటకంటే, 23:3లో ఇవ్వబడిన విశ్రాంతి దినమును గూర్చిన ఆజ్ఞ దేవుడు ఇచ్చిన నియామాలలో ముందుగా ఉన్నదని సూచిస్తుంది. "యెహోవా నియామకకాలములు" 23:2 తరువాత కంటే వాస్తవానికి ఈ వచనము తరువాత ప్రారంభమౌతాయి.

**వచనము 5.** అధ్యాయములో చర్చించబడిన వార్షిక వేడుకలలో మొదటిది **పస్కా.** దీనిని **మొదటి నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు**[9] జరుపవలెను. హెబ్రీ క్యాలెండరులో మొదటి నెల, నిసాన్/అబీబు (నిర్గమ. 23:15), అనగా మన మార్చి/ఏప్రిల్ నెలలతో సమానము.[10]

పస్కా అనగా ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయుల విమోచనను జ్ఞాపకము చేసుకొను వేడుక. దేవుడు ఐగుప్తీయులను పదియవ మరియు చివరి తెగులుతో కొట్టినప్పుడు - జ్యేష్ఠ కుమారుల మరణము - గొర్రెపిల్ల రక్తమును ద్వారా బంధములకు రాసిన ఇశ్రాయేలీయుల గృహములను అతడు "దాటిపోయెను." వచనము 5, ఇశ్రాయేలీయులు వేడుకను ఆచరించాలి అని మాత్రమే చెబుతుంది; ఎలా పస్కా పండుగను ఆచరించాలి అను విషయమును, మరి ప్రత్యేకముగా దేవుడు ఇశ్రాయేలీయుల జ్యేష్ఠ కుమారులను తప్పించినప్పుడు ఏ ఆజ్ఞలను ఇచ్చెను అను విషయములను గూర్చిన ప్రస్తావన ఇవ్వలేదు (నిర్గమ. 12; 13). ఆ సమయములో, పస్కా పండుగను ఆచరించుచు దేవుని ప్రజలు ఆ సంఘటనను జ్ఞాపకము చేసుకోవాలని దేవుడు నియమించెను. వాస్తవానికి, మత్తయి సువార్త 26లో

స్పష్టమైనట్లుగా ఇశ్రాయేలీయులు ఈ వేడుకను తరచు జరుపుకున్నారు.[11]

**వచనములు 6-8.** తదుపరి దేవుడు **పులియని రొట్టెల పండుగను** గూర్చిన హెచ్చరికలను ఇచ్చాడు, అది పస్కా పండుగ వేడుక తరువాత దినమున **(అనగా ఆ నెల** [మొదటి] **పదునయిదవ దినమున)** ప్రారంభమౌతుంది మరియు అది **ఏడు దినముల** వరకు (నెలలోని 21వ తారీఖు వరకు) కొనసాగుతుంది. ఇక్కడ ఇవ్వబడిన ఆదేశములు తెలియపరచు విషయములేవనగా (1) వేడుక జరుగు ఏడు దినములు కూడా ఇశ్రాయేలీయులు **పొంగని వాటినే తినవలెను**; (2) ఏడు దినములలోని, **మొదటి దినమున**, మరియు **ఏడవ దినమున**, **జీవనోపాధియైన ఏ పనియు** కూడా ఇశ్రాయేలీయులు చేయకూడదు; (3) ఆ రెండురోజుల్లో, వారు **పరిశుద్ధ సంఘముగా** కూడుకోవాలి లేదా సమాపేశమవ్వాలి; మరియు (4) ఏడురోజుల్లో ప్రతిరోజు కూడా ఇశ్రాయేలీయులు **యెహోవాకు హోమార్పణము చేయాలి** - బలిపీఠము మీద అర్పణ దహించబడాలి.[12]

పులియని రొట్టెల పండుగ సమయములో ఇశ్రాయేలీయులు "జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు" (23:7, 8) అను మాటలు ఆసక్తికరంగా ఉన్నాయి. విశ్రాంతి దినమును గూర్చిన ఆజ్ఞ ప్రకారంగా ఇశ్రాయేలీయులు "ఏ *పనియైనను* చేయకూడదు" (23:3). అదేవిధంగా, ప్రాయశ్చిత్తము దినమునందు కూడా ప్రజలు "ఏ *పనియు* చేయకూడదని" (23:28) *"ఏ పనియు"* చేయకూడదని (23:31), మరియు *మహా విశ్రాంతి* దినమని (23:32) చెప్పబడింది. విరుద్ధంగా, ఇతర వేడుకలలో విశ్రాంతిని గూర్చిన ఆజ్ఞ, ఇశ్రాయేలీయులు *"జీవనోపాధియైన ఏ పనియు"* చేయకూడదని చెప్పబడింది; పస్కా మరియు పులియని రొట్టెల పండుగ (23:7, 8), వారముల పండుగ (23:21), శృంగధ్వనుల పండుగ (23:25), పర్ణశాలల పండుగ (23:35, 36) సందర్భములో ఇది వాస్తవం.[13] (వక్కాణం చేర్చబడెను.)

స్పష్టముగా, దేవుడు "ఏ పనియైనను" చేయకూడదు మరియు "జీవనోపాధియైన ఏ పనియు" చేయకూడదను అనువాటి మధ్య వ్యత్యాసమును చూపిస్తున్నాడు. వారంత విశ్రాంతి దినమున మరియు వార్షిక ప్రాయశ్చిత్త దినమున, ఇశ్రాయేలీయులు ఎటువంటి పనిని చేయకూడదు, చిన్నచిన్న పనులైన కట్టెలు ప్రోగుచేసుకోవడం లేదా నిప్పు అంటించడం లాంటివి (సంఖ్యా. 15:32-36) కూడా చేయకూడదు ఇతర ప్రత్యేకమైన దినములలో, బహుశా గృహ పనులకు హాజరు కావచ్చు, కాని అనుదిన పనులను మాత్రం చేయకూడదు లేదా అతని ఇంటి చుట్టూగాని లేదా పొలము చుట్టూ గాని భారమైన పని చేయకూడదు.

ఇశ్రాయేలీయులు ఐగుప్తును చాల ఆతురతతో విడిచిపెట్టిన కారణమున పిండి పులియడానికి అవకాశము లేదు గనుక వారు తమతో తీసుకువచ్చిన రొట్టె పులియలేదు అనిన సత్యము నుండి పులియని రొట్టెల పండుగ యొక్క పేరు వచ్చింది (నిర్గమ. 12:34). పస్కా పండుగవలె, ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయుల యొక్క విమోచనను అది జ్ఞాపకం చేస్తుంది. ఆ విమోచన దేవుని ప్రజలను ఎల్లప్పుడు నిర్వచించు కృపా కార్యము. పస్కా మరియు పులియని రొట్టెల పండుగకు మధ్య ఉన్నటువంటి సన్నిహిత సంబంధము కొన్నిసార్లు ఒకే పండుగగా ఆలోచించదగిన రెండు పండుగలకు దారితీసింది.

పులియని రొట్టెల పండుగ అనునది మూడు పండుగలలో ఒకటిగా ఉంది మరియు ఆ దినమున ఇశ్రాయేలీయుల పురుషులందరు దేవునికి "పండుగను ఆచరించాలి" మరియు "ప్రభువైన యెహోవా సన్నిధిని కనబడవలెను" (నిర్గమ. 23:14-17). మిగిలిన రెండు ఏవనగా "ప్రథమ ఫలముల పండుగ" (వారముల పండుగ లేదా పెంతెకొస్తు పండుగ) మరియు "సంవత్సర అంతములో పనలను ఇంటికి చేర్చు పండుగ" (గుడారాల పండుగ). వారు కనానులో స్థిరపడినతరువాత, ప్రతి యేడాది ఈ మూడు వేడుకలలో, దేవునిని ఆరాధించుట కొరకు ఇశ్రాయేలీయులందరు కూడ యాత్రను చేయాలి. ఇందువలన, వాఖ్యానకర్తలు ఈ పండుగలను కొన్నిసార్లు "యాత్రా సంబంధిత విందులు."

## ప్రథమ ఫలములను అర్పించుట (23:9-14)

**[9]మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను [10]నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుమునేను మీ కిచ్చు చున్న దేశమునకు మీరు వచ్చి దాని పంటను కోయు నప్పుడు మీ మొదటి పంటలో ఒక పనను యాజకుని యొద్దకు తేవలెను. [11]యెహోవా మిమ్ము నంగీకరించునట్లు అతడు యెహోవా సన్నిధిని ఆ పనను అల్లాడింపవలెను. విశ్రాంతిదినమునకు మరుదినమున యాజకుడు దానిని అల్లాడింపవలెను. [12]మీరు ఆ పనను అర్పించుదినమున నిర్దోష మైన యేడాది పొట్టేలును యెహోవాకు దహనబలిగా అర్పింపవలెను [13]దాని నైవేద్యము నూనెతో కలిసిన రెండు పదియవ వంతుల గోధుమపిండి. అది యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము. దాని పానార్పణము ముప్పావు ద్రాక్షారసము. [14]మీరు మీ దేవునికి అర్ప ణము తెచ్చువరకు ఆ దినమెల్ల మీరు రొట్టె యేమి పేలాలేమి పచ్చని వెన్నులేమి తినకూడదు. ఇది మీ తర తరములకు మీ నివాసస్థలములన్నిటిలో నిత్యమైన కట్టడ.**

"ప్రథమ ఫలముల" అర్పణను గూర్చి దేవుడు ఇక్కడ ఇశ్రాయేలీయులకు హెచ్చరికలను ఇచ్చాడు. ఈ హెచ్చరికలు వేరొక పండుగను గూర్చి చర్చించుటలేదు, కాని పైన చర్చించబడిన రెండు వేడుకలను గూర్చి మాట్లాడుతుంది, అదే విధముగా 23:15లో ఆరంభమైన చర్చను గూర్చి వివరించబడింది. Christopher J. H. Wright ఈ చర్చను గూర్చిన సందర్భమును ఇక్కడ ఇచ్చాడు:

> *ఇశ్రాయేలీయుల క్యాలెండరు లోని మొదటి నెల* (lunar) అనేది మార్చి నెల మధ్యనుండి ఏప్రిల్ నెల వరకు. ఇది శీతాకాలపు వర్షాకాలం చివర్లో వచ్చి, పంటకాలము ప్రారంభంలో జరుగుతుంది, ఇది యవ్వలతో ఆరంభమై, మొలకెత్తడానికి సిద్ధంగా ఉన్న మొట్టమొదటి పంట. కాబట్టి *ప్రథమఫలముల* అర్పణ [23:9-14] అనునది పస్కా పండుగతో మరియు పులియని రొట్టెల పండుగతో అనుసంధానం కలిగియున్నదే తప్ప NIV పేరుతో మరియు ఉపశీర్షికల పేరుతో తప్పుదారి పట్టించే విధంగా ఉన్న ప్రత్యేకమైన పండుగ కాదు.[14]

23:9-14 ఒక ప్రత్యేకమైన పండుగను సూచించుటలేదు అను నిర్ణయాత్మకమైన

సాక్ష్యము ఏమనగా వాక్యభాగము "పరిశుద్ధసంఘములో" ప్రజలు పాలుపొందుటను గూర్చి మాట్లాడుటలేదు; మరియు ప్రజలు విశ్రాంతిని తీసుకొనవలసిన అవసరతను కూడా కోరదు. ఇశ్రాయేలీయులు పాటించవలసిన "నియామకకాలములో"ని మూడు లక్షణములలో ఇవి రెండు.

**వచనములు 9, 10.** దేవుడు వారికి **ఇచ్చుచున్న దేశమునకు వచ్చి**న తరువాతనే ఈ నియమము ప్రభావవంతంగా ఉండాలి అని చెప్తూ **ప్రథమ ఫలములను** గూర్చిన దేవుని హెచ్చరికలు ఆరంభమౌతాయి. ఈ లక్షణములు సమంజసమైనవి: ఎడారిలో, వారు ఏ పంటను పండించలేదు గనుక ఇచ్చుటకు "ప్రథమ ఫలములు" లేవు. ఇది వాక్యభాగంలోని ఒక ఆశాజనకమైన సానుకూల మాటలు చేర్చబడినవి: ఇశ్రాయేలీయులు దేవుడు వాగ్దానము చేసిన దేశమునకు ప్రవేశమయ్యే సమయము మరియు అక్కడ వారు విజయవంతంగా పంటను కోసే సమయము వస్తుంది!

మొదటి పంటను గూర్చిన సూచనలను **యెహోవా** ఇచ్చెను. **విశ్రాంతి దినమునకు** మునుపు ప్రతి ఇశ్రాయేలీయుడు **పన** లోని (బహుశా యవ్వల పంట) మొదటి పంటను యాజకుని యొద్దకు తీసుకొనిరావలెనని ఈ హెచ్చరికలు సూచిస్తున్నాయి.[15]

**వచనములు 11-14.** అర్పణ అర్పించవలసిన పద్ధతిని గూర్చిన వివరణలు ఈ వచనములలో ఇవ్వబడెను.

**విశ్రాంతిదినమునకు మరుదినమున**, ఆరాధికుడు తీసుకువచ్చిన **పనలోని** మొదటిపంటను **యాజకుడు అల్లాడింపవలెను**. అలా చేయుట కొరకు, అతడు దానిని పైకి ఎత్తి, అది **దేవునికి** సమర్పించబడుతుందని సూచించే కదలికతో దానిని అల్లాడింపవలెను. పనను అల్లాడించడం అవసరం గనుక వాక్యభాగములో చెప్పబడిన అర్పణను అతడు అర్పించినప్పుడు అరాధికుడను **అంగీకరించబడతాడు** (23:11).

అదే దినమున ("విశ్రాంతి దినము తరువాత"), ఆరాధికుడు నిర్దోష మైన యేడాది పొట్టేలును యెహోవాకు దహనబలిగా అర్పింపవలెను దాని నైవేద్యము నూనెతో కలిసిన రెండు పదియవ వంతుల[16] గోధుమపిండి. అది యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము. దాని పానార్పణము ముప్పావు ద్రాక్షారసము[17] (23:12, 13).

ఆరాధికుడు తమ మొదటి పంటను **దేవునికి** అర్పించేవరకు, అతడు తాజాగా పండించిన **ధాన్యమును** తన కొరకు ఉపయోగించుకొనకూడదు లేదా **తినకూడదు.** ఆ సమయము నుండి కూడ వారు ఎక్కడ నివసించినప్పటికీ ఇశ్రాయేలీయులందరు ఈ నియమమును పాటించాలని ఆజ్ఞాపిస్తూ దేవుడు (ఈ విషయములను) ముగించెను (23:14).

23:11లో చర్చించబడిన "విశ్రాంతి దినమును" గూర్చి వివాదాస్పదమైన ప్రశ్నలు ఉన్నప్పటికీ, పస్కా తరువాత పులియని రొట్టెల పండుగ సందర్భములో జరిగిన విశ్రాంతి దినమును సూచిస్తున్నట్లు కనిపిస్తుంది. "విశ్రాంతి దినమునకు మరుదినమున" మొదటి పంటను అర్పించాలి. అప్పటినుండి "విశ్రాంతి" ఏడు వారములు లెక్కించబడతాయి; మరియు వారముల పండుగ ఆచరించబడేది.

## వారముల పండుగ (23:15-22)

15మీరు విశ్రాంతిదినమునకు మరునాడు మొదలుకొని, అనగా అల్లాడించు పనను
మీరు తెచ్చిన దినము మొదలు కొని యేడు వారములు లెక్కింపవలెను; లెక్కకు
తక్కువ కాకుండ ఏడు వారములు ఉండవలెను. 16ఏడవ విశ్రాంతి దినపు
మరుదినమువరకు మీరు ఏబది దినములు లెక్కించి యెహోవాకు క్రొత్తఫలముతో
నైవేద్యము అర్పింప వలెను. 17మీరు మీ నివాసములలోనుండి తూములో రెండేసి
పదియవవంతుల పిండిగల రెండు రొట్టెలను అల్లాడించు అర్పణముగా తేవలెను. వాటిని
గోధుమపిండితో చేసి పులియబెట్టి కాల్చవలెను. అవి యెహోవాకు ప్రథమఫలముల
అర్పణము. 18మరియు మీరు ఆ రొట్టె లతో నిర్దోషమైన యేడు ఏడాది మగ గొఱ్ఱపిల్లలను
ఒక కోడెదూడను రెండు పెద్ద పొట్టేళ్లను అర్పింపవలెను. అవి వారి నైవేద్యములతోను
వారి పానార్పణములతోను దహనబలియై యెహోవాకు ఇంపైన సువాసనగల హోమ
మగును. 19అప్పుడు మీరు మేకలలో ఒక పోతును పాపపరిహారార్థబలిగా అర్పించి
రెండు ఏడాది గొఱ్ఱపిల్లలను సమాధానబలిగా అర్పింపవలెను. 20యాజకుడు
ప్రథమఫలముల రొట్టెలతో వాటిని ఆ రెండు పొట్టేళ్లను యెహోవా సన్నిధిని
అల్లాడింపవలెను. అవి యెహోవాకు ప్రతి ష్ఠింపబడినవై యాజకునివగును. 21ఆనాడే
మీరు పరిశుద్ధ సంఘముగా కూడవలెనని చాటింపవలెను. అందులో మీరు
జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. ఇది మీ సమస్తనివాసములలో మీ
తరతరములకు నిత్యమైన కట్టడ. 22మీరు మీ పంటచేను కోయునప్పుడు నీ పొలము
యొక్క ఓరలను పూర్తిగా కోయకూడదు, నీ కోతలో రాలిన పరిగెను ఏరుకొనకూడదు,
బీదలకును పరదేశులకును వాటిని విడిచిపెట్టవలెను; నేను మీ దేవుడనైన
యెహోవాను.

పస్కా పండుగకు విరుద్ధంగా పులియని రొట్టెల పండుగ కూడ ఈ వాక్యభాగములో పేర్కొనబడలేదు. అది “వారముల పండుగగా” పిలువబడుతుంది (నిర్గమ. 34:22) ఎందుకనగా అది పస్కా మరియు పులియని రొట్టెల తరువాత ఏడు వారములకు వస్తుంది. యవ్వల పంటకోత చివర్లో (ద్వితీ. 16:9) మరియు గోధుమల కోతకాలంలో ఆరంభంలో ప్రారంభమౌతుంది (నిర్గమ. 34:22). అందువలన, ఇది “వారముల పండుగగా” సూచించబడింది (నిర్గమ. 23:16) మరియు “ప్రథమ ఫలముల దినము”గా సూచించబడింది (సంఖ్యా. 28:26). తరువాత కాలములో, అది “పెంతెకొస్తు”గా (గ్రీకు పదము నుండి అర్థము “యాభై” లేదా “యాభైయవ”) పిలువబడింది ఎందుకనగా పస్కా మరియు పులియని రొట్టెల పండుగ తరువాత యాభై రోజులకు వస్తుంది.[18] లేవీయకాండము సంబంధమును తెలుపబడకపోయినప్పటికీ, ఈ వేడుక పస్కా పండుగ తరువాత యాభై రోజుల తరువాత సీనాయి కొండపై[19] ఇవ్వబడిన ధర్మశాస్త్రమునకు అనుసంధానం కలిగియున్నది.

**వచనములు 15-17.** ఏ దినమున ఆచరించబడాలనిన విషయమును గూర్చి ప్రత్యేకముగా చెప్తూ దేవుడు ఆయన ఆదేశములను ఆరంభించెను: పస్కా/పులియని

రొట్టెల పండుగ మొదలుకొని **ఏడు వారములు తరువాత** - ఆరంభ **విశ్రాంతి దినము** నుండి యాభై దినములకు.

23:11, 15లో ఉన్నటువంటి విశ్రాంతి దినము చర్చకు సంబంధించినది. మునుపు చెప్పబడినట్లుగా, అత్యంత ఆవశ్యకమైన అనువాదము ఏమనగా ఇతర వివాదములకు అవకాశం ఉన్ననూ[20] ఏడు వారములు లెక్కించదగిన విశ్రాంతి దినము పులియని రొట్టెల[21] విశ్రాంతి దినముగా ఉన్నది. ఆ ప్రశ్నకు సరియైన సమాధానము ఏదైననుసరే, అది వాక్యభాగము యొక్క ప్రాథమిక అర్థమును లేదా ఏ విధమైన సిద్ధాంతములను ప్రభావితం చేయదు.[22]

**రెండు రొట్టెలు కలిగియున్న క్రొత్తఫలములతో యెహోవాకు నైవేద్యము అర్పించుటతో** విందు మొదలౌతుంది. ఇవి **తూములో రెండేసి పదియవవంతుల గోధుమపిండితో చేసి పులియబెట్టి కాల్చవలెను.** రొట్టెలను యాజకుని వద్దకు తీసుకురావలెను, అవి అతడు **అల్లాడించు అర్పణముగా** దేవునికి అర్పించును.[23] పులిసిన (పులియని రొట్టె కాకుండ) రొట్టె ఆయనకు అర్పణముగా అర్పించబడాలని కోరింది కేవలము ఈ సందర్భములో మాత్రమే. ఏడు వారముల క్రితం అర్పించబడిన అర్పణములవలె, ఈ ధాన్యనైవేద్యము **యెహోవాకు ప్రథమఫలముల** అర్పణగా పిలువబడెను. బహుశా, ఏడు వారముల క్రితం అర్పించబడినవి యవ్వల పంటలో "ప్రథమఫలములు"; ఈ "ప్రథమఫలములు" బహుశా గోధుమాపంట నుండి తీసుకొనబడినవి.

**వచనములు 18, 19.** రెండు **రొట్టెలు** కాకుండ, వివిధ రకములైన అర్పణలను కూడ అర్పించాలి . . . **యేడు ఏడాది మగ గొఱ్ఱపిల్లలను ఒక కోడెదూడను రెండు పెద్ద పొట్టేళ్లను,** వీటిని **నైవేద్యములతో**, **పానార్పణములతోను దహనబలిగా** అర్పించవలెను. అదనముగా, **ఒక** మేకపోతు **పాపపరిహారార్థబలిగా** అర్పించాలి, అదేవిధంగా **రెండు ఏడాది గొర్రెపిల్లలను సమాధానబలిగా** అర్పించవలెను.

23:9-14లో ఇవ్వబడిన ప్రథమఫలముల అర్పణలకు ఈ అర్పణలు వ్యత్యాసముగా ఉన్నాయి. ఆ వాక్యభాగములో ప్రతి ఇశ్రాయేలీయుడు దేవుని అర్పణగా ఒక గొర్రెపిల్లను అర్పించెను; ఈ వాక్యభాగములో, 23:17-19లో చెప్పబడిన అర్పణలను ప్రతి ఇశ్రాయేలీయుడు అర్పించకుండ, ఆ అర్పణలు ప్రజలందరికి బదులుగా అర్పించబడు ఒకే విధమైన అర్పణలుగా ఉన్నాయి. ఈ అభిప్రాయమునకు రెండు పరిశీలనలు ఉన్నాయి: (1) ఈ కట్టడ కోరుచున్న జంతువులన్నిటిని అందించడానికి ప్రతి ఇశ్రాయేలీయుడి కుటుంబమునకు సాధ్యపడనిది కాకపోయిన కష్టముగా ఉంటుంది. (2) సంఖ్యాకాండము 28:27-31లో, వారముల విందులో అర్పించవలసిన అర్పణలను గూర్చి చెప్పబడింది, మరియు అక్కడ ఇవ్వబడిన అర్పణల జాబితా ఇక్కడ కోరుచున్న అర్పణలు ఒకటిగానే ఉన్నాయి.

**వచనములు 20, 21. యాజకుడు ప్రథమఫలముల రొట్టెలతో** ఈ అర్పణలను **ఆ రెండు పొట్టేళ్లను అల్లాడించాలి.** ఈ విధముగా, ఆ దినమున అర్పించబడిన అర్పణలు **యెహోవాకు ప్రతిష్ఠితముగా** ఉంటాయి. అర్పణలకు అదనముగా, ఈ వారముల విందు **పరిశుద్ధసంఘముగా కూడుకొను** దినముగా ఉండాలి. దేవునిని ఆరాధించుట కొరకు ప్రజలు సమాజముగా కూడుకోవాలి. తదుపరి, ప్రజలు **జీవనోపాధి యైన ఏ పనియు**

**చేయకూడదు**. వారముల విందుకు సంబంధించిన నియమాలు **నిత్యమైన కట్టడగా**, ఇశ్రాయేలీయుల రానున్న **తరములన్నిటికి** వర్తించునను మాటలతో ఆ దినమును గూర్చి ఇవ్వబడిన ఆదేశములు ముగుస్తాయి.

**వచనము 22.** ఈ వచనము తప్పుస్థానంలో ఉన్నట్లు కనిపిస్తుంది. "నియామకకాలములలో" దేవుని ఆరాధించుటను గూర్చి చెప్పబడిన అధ్యాయములోని మధ్యభాగములో - ఆయన ప్రజల కొరకు ఆయన పరిశుద్ధపరచిన వార్షిక పండుగలు - ఎలాంటి హెచ్చరిక లేకుండా వ్యవసాయకులు తమ పొలములను పేదలకు ఉపయోగపడు విధముగా కోయాలని వారికి చెప్పబడింది. ప్రత్యేకముగా, [ఆయన] **పొలము యొక్క ఓరలను పూర్తిగా కోయకూడదని**, [ఆయన] **కోతలో రాలిన పరిగెను ఏరుకొనకూడదని, బీదలకును పరదేశులకును** వాటిని విడిచిపెట్టవలెనని ఇశ్రాయేలీయులను ఆజ్ఞాపించబడెను.

మునుపు 19:9, 10లో ఇవ్వబడిన నియమము సంక్షిప్త రూపమయినప్పటికీ, ఇది ఈ సందర్భములో ఎలా ఇముడుతుందో చూడండి కష్టం. బహుశా, ఈ నియమములలో ప్రథమఫలములను గూర్చి ఒత్తి చెప్పడం "పంట" అంశమును గూర్చి వెల్లడిస్తుంది; బీదలను మరియు పరదేశులను జ్ఞాపకము చేసుకోకుండా పంటలను కోయాలనే ఆలోచనలను ఆయన ప్రజలు కలిగియుండడం దేవుడు కోరుకోవడం లేదు.

అర్పణలు అర్పించినప్పటికీ బీదలకు సహాయము చేయాలని ఇశ్రాయేలీయులకు జ్ఞాపకం చేయుటకు వచనము 22 చేర్చబడింది. ఆరాధించుటకు దేవుడు "నియామకకాలములను" నియమించాడు, మరియు బీదలను కూడా కనికరించాలని ఆయన వారికి తెలియజేసాడు. మతము అనగా ఆరాధించుట *లేదా* ప్రజల కొరకు మంచి కార్యములు చేయుట అనిన దృష్టిలో దేవుడు చూడలేదు. అయితే మతమనగా *రెండు:* ఆయనను సంతోషపెట్టుట కొరకు, ఆయనను ఎల్లప్పుడు *ఆరాధించాలి మరియు* మంచి కార్యముల ద్వారా ఇతరులకు సహాయపడాలి.

## శృంగధ్వనుల పండుగ (23:23-25)

**23మరియు యెహోవా మోషేకు ఈలాగు సెల విచ్చెను. 24నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము ఏడవ నెలలో మొదటి దినము మీకు విశ్రాంతిదినము. అందులో జ్ఞాపకార్థశృంగధ్వని వినినప్పుడు మీరు పరిశుద్ధ సంఘముగా కూడవలెను. 25అందులో మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయుటమాని యెహోవాకు హోమము చేయవలెను.**

ఇశ్రాయేలీయుల యొక్క "నియామక కాలములలో" చర్చించబడిన తదుపరి పండుగ ఏదనగా శృంగధ్వనుల పండుగ.

**వచనములు 23-25.** ఇశ్రాయేలీయుల యొక్క ధార్మిక సంవత్సరములో రెండవ భాగము **ఏడవ నెలతో**, తిష్రి మన సెప్టెంబర్/అక్టోబర్ నెలలతో ఆరంభమౌతుంది. ఇశ్రాయేలీయుల మూడు వార్షిక "నియామకకాలము"ల నెల: శృంగధ్వనుల పండుగ, ప్రాయశ్చిత్త దినము, మరియు పర్ణశాలల పండుగ - మూడు పండుగలు.

"ఏడవ నెల" యొక్క ప్రాముఖ్యత ఇశ్రాయేలీయుల ధార్మిక క్యాలెండరులోని

"ఏడు" సంఖ్యకి ఉన్నటువంటి ప్రాముఖ్యతను ఉదహరిస్తుంది. (1) ప్రతివారములోని ప్రతి ఏడవ దినము విశ్రాంతి దినముగా ఆచరించాలి. (2) పస్కా పండుగ మొదటి నెల పద్నాలుగవ దినమందు ఆచరించబడాలి, లేదా ఏడు దినములలోని రెండవ కాలము చివర్లో. (3) వారముల పండుగ ఏడు దినములు కలిగియున్న ఏడు వారముల తరువాత జరుగుతుంది. (4) ఏడవ నెల మూడు ప్రాముఖ్యమైన పండుగలను కలిగియుంది. (5) ప్రాముఖ్యమైనటువంటి పండుగలలో రెండు పండుగలు మాత్రం ఏడు దినములు ఆచరించాలి - పులియని రొట్టెల పండుగ మరియు పర్ణశాలల పండుగ. (6) ఏడవ సంవత్సరం ప్రత్యేకమైనది, విశ్రాంతి సంవత్సరం. (7) ఏడు ఏడు సంవత్సరాలు యాభైయవ సంవత్సరమును తెస్తుంది, అది హితవత్సరము. Gleason L. Archer, Jr. ఈ విధముగా చెప్పారు, ఈ "ఏడులన్నీ" "పరిశుద్ధ సంఖ్యయైన ఏడు" ప్రాముఖ్యతను సూచిస్తుంది అది "దేవుని పరిపూర్ణ పనిని" సూచిస్తుంది.[24]

శృంగధ్వనుల పండుగ ఏడవ నెలలో **మొదటి దినమున** జరుగుతుంది.[25] శృంగధ్వనులు **వినినప్పుడు** ప్రజలు పరిశుద్ధసంఘముగా కూడుకోవాలి (సంఖ్యాకాండము 10:10).[26] ఆ దినము **విశ్రాంతి**[27] **(జీవనోపాధియైన** ఏ పనియు చేయకూడదు) దినముగా ఆచరించబడాలి. ఇది ఒక **పరిశుద్ధసంఘమును** కలిగియుండాలి మరియు బలులు అర్పించుట చేత **యెహోవాకు హోమము చేయాలి.**[28]

తరువాత సంవత్సరములలో, ఇశ్రాయేలీయుల యొక్క ఏడవ నెల పౌర క్యాలెండరులో మొదటి నెలగా ఆయెను, మరియు శృంగధ్వనుల పండుగ నూతన సంవత్సర దినముగా అయ్యింది. యూదులు నేడు కూడా ఈ వేడుకను ఆచరిస్తూ మరియు "Rosh Hashanah"గా పండుగను జరుపుకొంటున్నారు ("సంవత్సరములో [మొదటిది] అధికారం ఉన్నది").

## ప్రాయశ్చిత్త దినము (23:26-32)

**26మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. 27ఈ యేడవ నెల పదియవ దినము పాపము నిమిత్తమైన ప్రాయశ్చిత్తార్థ దినము; అందులో మీరు పరిశుద్ధసంఘముగా కూడవలెను. మిమ్మును మీరు దుఃఖపరచుకొని యెహోవాకు హోమము చేయవలెను. 28ఆ దినమున మీరు ఏ పనియు చేయకూడదు; మీ దేవుడైన యెహోవా సన్నిధిని మీరు మీ నిమిత్తము ప్రాయశ్చిత్తము చేసికొనుటకై అది ప్రాయశ్చిత్తార్థ దినము. 29ఆ దినమున తన్ను తాను దుఃఖపరుచుకొనని ప్రతివాడు తన ప్రజలలోనుండి కొట్టివేయబడును. 30ఆ దినమున ఏ పనినైనను చేయు ప్రతివానిని వాని ప్రజలలోనుండకుండ నాశము చేసెదను. 31అందులో మీరు ఏ పనియు చేయకూడదు. అది మీ సమస్త నివాసములలో మీ తరతరములకు నిత్యమైన కట్టడ. 32అది మీకు మహా విశ్రాంతిదినము, మిమ్మును మీరు దుఃఖపరచుకొనవలెను. ఆ నెల తొమ్మిదవనాటి సాయంకాలము మొదలుకొని మరుసటి సాయంకాలమువరకు మీరు విశ్రాంతిదినముగా ఆచరింపవలెను.**

తరువాత చెప్పబడిన ప్రత్యేక దినమేదనగా ప్రాయశ్చిత్త దినము, బహుశా ఇది దేవుడు నియమించిన "నియామక దినములలో" అత్యంత ప్రాముఖ్యమైన దినము. ఈ దినమును గూర్చిన హెచ్చరికలు లేవీయకాండము 16లో ముందుగా ఇవ్వబడ్డాయి. ప్రజల కొరకు ప్రాయశ్చిత్తము చేయునప్పుడు యాజకుడు ఏమి చేయాలో అక్కడ ఒత్తి చెప్పబడింది. 23:26-32లో, ఈ ప్రాముఖ్యమైన దినమును ఆచరించుటకు ప్రతి ఇశ్రాయేలీయుడు ఏమి చేయాలో ఇక్కడ దేవుడు ఒత్తి చెప్పాడు.

**వచనములు 26-28. ప్రాయశ్చిత్త దినమును**[29] పేర్కొంటూ మరియు వివరిస్తూ **యెహోవా** హెచ్చరికలను ఆరంభించెను. **యేడవనెల పదియవ దినమున పరిశుద్ధసంఘముగా** కూడుకొను దినము. ప్రజలు [తమ] **ఆత్మలను దుఃఖపరచుకొని** మరియు **యెహోవాకు హోమము చేయవలసిన** దినము (16:29-31 చూడండి). తన్నుతాను "దుఃఖపరచుకొనుట" అనేది ఉపవాసముతో కూడినది, ఇది పశ్చాత్తాపము చూపించు మరొక మార్గము కావచ్చు. ప్రధాన యాజకుడు చేయు ప్రాయశ్చిత్త బలి సమర్థవంతం చేయుటకు, తాము చేసిన పాపములకు ప్రాయశ్చిత్తమును ప్రజలు చూపించాలని అర్థమౌతుంది. విశ్రాంతిని గూర్చి కూడ ఒత్తి చెప్పబడింది. పని చేయవద్దని చెప్పుటకు గల ఒక కారణం చెప్పబడింది: ఆ దినము రాజ్యమునకు బదులుగా యాజకులు **ప్రాయశ్చిత్తము చేయు దినము**.

**వచనములు 29, 30.** ఈ రెండు వచనములలో, ప్రాయశ్చిత్త దినమునకు సంబంధించి ఆజ్ఞలను గైకొనుటకొరకు దేవుడు పురికొల్పిన విధము కనిపిస్తుంది. **తన్నుతాను** [అక్షరార్థంగా "ఆత్మ"] **దుఃఖపరచుకొనని ప్రతివాడు**, **కొట్టివేయబడును**; మరియు **ఏ పనియైనను చేయు ప్రతివాడు** నాశనము చేయబడును.

**వచనములు 31, 32.** ప్రాయశ్చిత్త దినమును గూర్చిన భాగము ఆరంభమువలెనే ముగుస్తుంది, ఈ దినమున దుఃఖపరచుకోవడం మరియు విశ్రాంతి తీసుకోవడం ప్రాముఖ్యమైనవని ఒత్తి చెప్తూ (ఈ వచనములో రెండు మార్లు పునరావృత్తం చేయబడిన ఆజ్ఞ) ముగించబడుతుంది. ఈ నియమములు నిత్యమైన కట్టడగా ఆచరించబడాలను సమాచారమును అదనముగా చెప్తుంది.

ఈ దినము ఇతర "నియామక కాలముల"లో వ్యత్యాసముగా ఉన్న దినము. అత్యంత స్పష్టమైన వ్యత్యాసమేదనగా ప్రాయశ్చిత్త దినము యొక్క నిబంధన ప్రజలను **దుఃఖపరచుకోవాలని** తెలియజేస్తుంది. ఉపవాసమును ఆజ్ఞతో అమానముగా ఉంది ఈ ఆజ్ఞ. ఇతర పేడుకలు విందు పేడుకలైతే, ఈ దినము ఉపవాస దినము. ఇది ఉత్సాహ దినము కాదు పరీక్షించుకొని మారుమనస్సు పొందు దినము. **ఆ నెల తొమ్మిదవనాటి సాయంకాలము మొదలుకొని మరుసటి సాయంకాలమువరకు**, వారు **విశ్రాంతి దినముగా**[30] **ఆచరించవలెను** ఇశ్రాయేలీయులు తమ దినములను సాయంత్రం నుండి సాయంత్రం వరకు లెక్కించేవారు గనుక "పదియవ దినము" (23:27) "సాయంత్రము" నుండి ఆరంభమై మరుసటి "సాయంత్రకాలము" వరకు ముగుస్తుంది. ప్రాయశ్చిత్త దినమున "జీవనోపాధియైన పని" మాత్రమే చేయకుండా ఉండడం కాదు గాని **ఏ పనియు** కూడా చేయకూడదు.

## పర్ణశాలల పండుగ (23:33-44)

**[33]మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను [34]నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము ఈ యేడవ నెల పదునయిదవ దినము మొదలుకొని యేడు దినములవరకు యెహోవాకు పర్ణశాలల పండుగను జరుపవలెను. [35]వాటిలో మొదటి దినమున మీరు పరిశుద్ధసంఘముగా కూడవలెను. అందులో మీరు జీవనోపాధియైన యే పనియు చేయకూడదు. [36]ఏడు దినములు మీరు యెహోవాకు హోమము చేయవలెను. ఎనిమిదవ దినమున మీరు పరిశుద్ధసంఘముగా కూడి యెహోవాకు హోమార్పణము చేయవలెను. అది మీకు వ్రతదినముగా ఉండును. అందులో మీరు జీవనోపాధియైన యే పనియు చేయకూడదు. [37]యెహోవా నియమించిన విశ్రాంతిదినములు గాకయు, మీరు దానములనిచ్చు దినములుగాకయు, మీ మ్రొక్కు బడి దినములుగాకయు, మీరు యెహోవాకు స్వేచ్ఛార్పణ ములనిచ్చు దినములుగాకయు, యెహోవాకు హోమ ద్రవ్యమునేమి దహనబలి ద్రవ్యము నేమి నైవేద్యమునేమి బలినేమి పానీ యార్పణముల నేమి అర్పించుటకై పరిశుద్ధ సంఘపు దినములుగా మీరు చాటింపవలసిన యెహోవా నియామక కాలములు ఇవి. [38]ఏ అర్పణదినమున ఆ అర్పణ మును తీసికొని రావలెను. [39]అయితే ఏడవ నెల పదునయిదవ దినమున మీరు భూమిపంటను కూర్చుకొనగా ఏడు దినములు యెహోవాకు పండుగ ఆచరింపవలెను. మొదటి దినము విశ్రాంతి దినము, ఎనిమిదవ దినము విశ్రాంతిదినము. [40]మొదటి దిన మున మీరు దబ్బపండ్లను ఈతమట్టలను గొంజి చెట్లకొమ్మలను కాలువలయొద్దనుండు నిరవంజి చెట్లను పట్టుకొని యేడుదినములు మీ దేవుడైన యెహోవా సన్నిధిని ఉత్సహించుచుండవలెను. [41]అట్లు మీరు ఏటేట ఏడు దినములు యెహోవాకు పండుగగా ఆచరింపవలెను. ఇది మీ తరతరములలో నిత్యమైన కట్టడ. ఏడవ నెలలో దానిని ఆచరింపవలెను. [42]నేను ఐగుప్తుదేశములోనుండి ఇశ్రాయేలీయులను రప్పించినప్పుడు వారిని పర్ణశాలలో నివసింప చేసితినని మీ జనులు ఎరుగునట్లు ఏడు దినములు మీరు పర్ణశాలలలో నివసింపవలెను. ఇశ్రాయేలీయులలో పుట్టిన వారందరు పర్ణశాలలలో నివసింపవలెను. [43]నేను మీ దేవుడనైన యెహోవాను. [44]అట్లు మోషే ఇశ్రాయేలీయులకు యెహోవా నియామక కాలములను తెలియ చెప్పెను.**

సంవత్సరము యొక్క ప్రత్యేక దినములు పర్ణశాలల పండుగతో లేదా గుడారముల పండుగతో ముగిసాయి, అవి ఒలీవ మరియు ద్రాక్షా పంట చివరికాలము మరియు కోతకాలము యొక్క చివరి రోజులతో కూడా అనుసంధానము కలిగియున్నవి. ఈ వేడుక ఎనిమిది దినములు జరిగేది మరియు అది గొప్పగా ఆనందించవలసిన సమయము. కోతకాలమును బట్టి మరియు దేవుడు ఎడారిలో వారి పట్ల చూపిన శ్రద్ధను బట్టి ప్రజలు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించేవారు.

**వచనములు 33, 34.** ఇతర వేడుకలను గూర్చిన చట్టమును గూర్చి, ఈ భాగము వేడుక యొక్క పేరును చెప్తూ ప్రారంభించబడుతుంది - **పర్ణశాలల పండుగ** - మరియు ఎప్పుడు జరుపుకోవాలో ప్రత్యేకముగా చెప్పబడింది: **యేడవ నెల పదునయిదవ**

**దినము** మొదలుకొని **యేడు దినముల వరకు.**

**వచనములు 35, 36.** పండుగను ఏ విధముగా జరుపుకోవాలో అను విషయమును గూర్చిన వివరణను దేవుడు ఇచ్చాడు. **మొదటి దినమున పరిశుద్ధసంఘముగా కూడుకొనవలెను. యేడు దినములవరకు**, ప్రతిదినము కూడ బలులు అర్పించబడాలి. **ఎనిమిదవ దినమున** మరొక పర్యాయము **పరిశుద్ధసంఘముగా కూడుకొనవలెను.** మొదటిదినమందు మరియు ఎనిమిదవ దినమందు విశ్రాంతి దినముగా ప్రత్యేకించబడాలి; **జీవనోపాధియైన ఏ పనియు** ప్రజలు చేయకూడదు.

**వచనములు 37, 38. యెహోవా** ఆయన సందేశమును గూర్చి ఆయన ప్రజలకు జ్ఞాపకము చేయుటకొరకు విరామమును తీసుకొనెను: ఆయన గౌరవార్థంగా చేయబడు నియామకకాలములను గూర్చి, **పరిశుద్ధ సంఘములను** గూర్చి ఆయన వారికి హెచ్చరించెను. తదుపరి, ఈ వేడుకలలో ఆయనకు అర్పించబడవలసిన అర్పణలను గూర్చి ఆయన వివరించెను: **దహనబలిద్రవ్యము మరియు నైవేద్యము, బలి, పానీయార్పణము.** సంఖ్యాకాండము 29:12-38లో, పర్ణశాలల పండుగయొక్క ఏడు దినములలో ప్రతి దినము అర్పించవలసినటువంటి అర్పణల యొక్క వివరణను దేవుడు ఇచ్చెను. **ఏ అర్పణదినమున ఆ అర్పణ** అను పదసమూహము వేడుక యొక్క వేరు వేరు దినములలో వివిధ రకములైనటువంటి అర్పిణలను తీసుకొనివారాలనిన విషయమును సూచిస్తుంది. ఉదాహరణకు, మూడవ దినమున అర్పించుటకు అవసరమైన అర్పణ, రెండవ దినమున లేదా ఐదవ దినమున అర్పించకూడదు.

ఇశ్రాయేలీయులు అర్థం చేసుకొన్నారన్న నిశ్చయతకు, ఈ అర్పణలు కూడా ఆయనకు అర్పించే ఇతర సమర్పణలతో *పాటుగా* సమాజముగా గాని లేదా వ్యక్తిగతంగా గాని ఆయనకు అర్పించబడాలని చెప్పబడింది. ఈ ఇతర అర్పణలు ఏవనగా **విశ్రాంతి దినమున** అర్పించు అర్పణలు అదేవిధంగా ప్రజలు దేవుడు తీసుకొనివచ్చు **దానములు, మ్రొక్కుబడులు మరియు స్వేచ్ఛార్పణలు.**

**వచనములు 39-43.** పర్ణశాలల పండుగను గూర్చిన చివరి భాగము వేడుకను గూర్చిన ప్రత్యేకతను తెలియజేస్తుంది. అది ఒలీవ మరియు ద్రాక్షా కోత తరువాత, ఇశ్రాయేలీయులు **భూమి పంటను కూర్చుకొనినప్పుడు** ఈ పండుగను ఆచరించాలి. **మొదటి దినమున మరియు ఎనిమిదవ దినమున విశ్రాంతి దినముగా**[31] ఆచరించాలి (23:39). అంతమాత్రమే కాక, వారు **కొమ్మలను మరియు పండ్లను** ప్రోగుచేయాలి (23:40). వారు కొమ్మలను ఉపయోగించుకోవాలి, అనగా నివాసము కొరకై తాత్కాలికమైన **పర్ణశాలలను** లేదా "గుడారములను" నిర్మించుకోవాలని సూచిస్తుంది. అప్పుడువారు అలాంటి గృహాలలో ఇశ్రాయేలీయులు నివాసము చేసితిరనిన దానికి జ్ఞాపకముగా (ఈ నియమము ఇచ్చినప్పుడు వారు చేస్తున్నట్లు) వారు **ఏడు దినములవరకు**[32] **పర్ణశాలల్లో నివాసము చేస్తారు** (23:42). ఈ సమయమును జ్ఞాపకము చేసుకొనుట ద్వారా , దేవుడు **ఇశ్రాయేలీయులను ఐగుప్తు దేశమునుండి . . .** ఎలా విమోచించాడో (23:43) వారికి జ్ఞాపకం వస్తుంది. ఐగుప్తు బానిసత్వం నుండి దేవుడు ఆయన ప్రజలను రక్షించాడనిన సత్యము, మరియు ఎడారిలో వారి యొక్క

అవసరతలను తీరుస్తూ వారికి కాపాడిన సత్యము, ఈ వేడుకలో గొప్ప ఉత్సాహము కలిగించు విషయముగా ఉంది (23:40). ఈ నియమము **నిత్యమైన కట్టడ** అని వేడుక యొక్క ప్రాముఖ్యత మొదటిగా ఒత్తి చెప్పబడింది (23:41). రెండవదిగా, **నేను యెహోవాను** అని చెప్పుట ద్వారా నియమము యొక్క ప్రకటనను ముగించిన **దేవుడు చేత** అది ఆమోదించబడింది (23:43).

**వచనము 44.** 23:1, 2లో - **ఇశ్రాయేలీయులకు యెహోవా నియామక కాలములను తెలియ జెప్పుము**; దేవుడు **మోషేకు** చెప్పిన పని ప్రకారము ఆయన చేసానని పాఠకులను తెలియజేయడం ద్వారా అధ్యాయము - మరియు వేడుకలను గూర్చిన చర్చ ముగించబడింది. అందువలన, దేవునికి ప్రతిష్ఠించబడిన ప్రత్యేక దినములను ఆచరించుటలో విఫలమయ్యామని చెప్పుటకు సాకులు లేవు.

## అధ్యాయము 23లోని పండుగల యొక్క ఆరంభము:

## వ్యవసాయమా లేదా చారిత్రకతా?

ఈ అధ్యాయములోని వేడుకలు ఎలా ఆరంభమయ్యాయి అని కొంతమంది ప్రశ్నించారు. ఒక సిద్ధాంతము ఏదనగా, అవి వ్యవసాయ వేడుకలగా ఆరంభమైనవి, తరువాత కొంత కాలమునకు మాత్రమే అవి చారిత్రాత్మక సందర్భాలకు అనుసంధానం చేయబడడం జరిగింది. ఐగుప్తు నుండి విమోచించబడకమునుపే ఇశ్రాయేలీయులు కొన్ని ప్రత్యేకమైన దినములను (అనగా కోతపండుగ) ఆచరించారనేది సంభవనీయమైనది, బైబిలుని నమ్మేవారు, ఈ ప్రత్యేక దినములు దేవుడు సీనాయి కొండవద్ద ఇచ్చిన ఆజ్ఞలతో ఆరంభమైయ్యాయి మరియు వాటిలో చాలవరకు ఆరంభం నుండియే చారిత్రాత్మక సంఘటనలతో అనుసంధానం కలిగియున్నవనిన ఆలోచనను అంగీకరించాలి. అదే సమయములో, ఇశ్రాయేలీయులు తమ పంటను కోయునప్పుడు కృతజ్ఞత వేడుకలుగా వాటిని జరుపుకోవాలని దేవుడు స్పష్టం చేసాడు.

అందువలన, వేడుకలు సహజముగా రెండు కారణములను సూచిస్తాయి. మొదటగా, దేవుడు వారిని భౌతికముగా సృష్టించి మరియు వారిని మంచి పంటతో తృప్తిపరుస్తూ వచ్చాడని ఇశ్రాయేలీయులకు జ్ఞాపకం చేస్తుంది. రెండవదిగా, ఐగుప్తు నుండి వారిని విడిపించుట ద్వారా ఆయన వారని ఆత్మీయంగా ఎలా చేసాడో జ్ఞాపకము చేయుట. ఈ ఆత్మీయ విమోచన వారిని దేవుని ప్రజలుగా చేసెను. ఈ పండుగలు వారి యొక్క శారీరక శ్రేయస్సు మరియు ఆత్మీయ విముక్తిని జరుపుకొంటుంది, ఈ రెండు వారి యొక్క కనికరము గల దేవునికి ఋణపడి ఉన్నాయి.

## అన్వయము

### యూదుల పండుగలు మరియు క్రొత్త నిబంధన గ్రంథము (అధ్యా. 23)

*క్రొత్త నిబంధన గ్రంథములోని యూదుల పండుగలు.* క్రొత్త నిబంధన గ్రంథములో తరచు యూదుల పండుగలను గూర్చి చెప్పబడింది. సువార్తలలో "పస్కా" అను

పదము ఇరవై-ఆరు సార్లు కనిపిస్తుంది. లూకా 22:1, “పులియని రొట్టెల పండుగను” గూర్చి మాట్లాడుతుంది (మత్తయి 26:17; మార్కు 14:1 చూడండి); యోహాను 7:2 పర్ణశాలల పండుగను గూర్చి సూచిస్తుంది; మరియు యోహాను 10:22 “ప్రతిష్ఠిత వేడుకను” (పాతనిబంధన మరియు క్రొత్త నిబంధన మధ్యకాలములో ఇది ఆరంభమయ్యింది) గూర్చి మాట్లాడుతుంది. యేసు, ఒక నమ్మకమైన యూదునివలె, యూదుల వేడుకలను పాటించెను. పస్కాను జరుపుకొనుట కొరకై ప్రతి యేడాది అతని తల్లిదండ్రులు అతనితో కూడా కలసి గలిలయ నుండి యెరూషలేమునకు వెళ్లెడివారు (లూకా 2:41, 42). యేసు పరిచర్య చేస్తున్న కాలములో, యెరూషలేములో ప్రాముఖ్యమైన వేడుకలు జరుగుచున్నటువంటి సమయములో ఆయన అక్కడకు వెళ్లిన సందర్భములను యోహాను సువార్త ఒత్తి చెప్తుంది (యోహాను 2:23; 4:45; 5:1; 6:4; 7:2, 10 చూడండి). పస్కా పండుగ దినమున యేసు సిలువవేయబడెను (మత్తయి 26:17; మార్కు 14:12; లూకా 22:8; యోహాను 13:1). పెంతెకొస్తు దినమున మొదటి సువార్త సందేశం ప్రకటించబడింది, మరియు సంఘము ఆరంభమయ్యింది (అపొ. (2:1).

*యూదుల పండుగలు మరియు క్రొత్త నిబంధన వేదాంతము.* క్రైస్తవ వ్యవస్థ యొక్క యూదుల విందు చిహ్నములను క్రొత్త నిబంధన రచయితలు చూసారు.

1. క్రైస్తవ యుగములో ప్రథమ ఫలములు. R. K. Harrison ఈ విధముగా పరిశీలించెను,

> ప్రథమ ఫలముల అంశము క్రొత్త నిబంధన రచయితలలో పసిద్ధి చెందిన విషయము, మొట్టమొదటిగా ఆత్మ యొక్క ప్రథమ ఫలములుగా (రోమా. 8:23); క్రైస్తవ సంఘమును హింసించు యూదుల విషయములో (రోమా. 11:16); వ్యక్తిగత విశ్వాసుల విషయములో (రోమా. 16:5); మృతులలోనుండి లేపబడినవారిలో క్రీస్తు ప్రథమ ఫలముగా (1 కొరింథీ. 15:20); సత్యవాక్యము వలన తిరిగి జన్మించిన విశ్వాసుల విషయములో (యాకోబు 1:18); ప్రథమ ఫలములుగా కొనబడిన సమూహము విషయములో (ప్రకటన 14:4).[33]

2. క్రీస్తు పస్కా బలిపశువుగా మరియు క్రైస్తవులు పులియని రొట్టెలుగా. పౌలు, పస్కా మరియు పులియని రొట్టెల పండుగను క్రీస్తు ఇచ్చు రక్షణతో పోల్చుతూ, ఇలా వ్రాసాడు,

> . . . పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయునని మీరెరుగరా? మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్తముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడి. ఇంతే కాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను గనుక పాతదైన పులిపిండితోనైనను దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండితోనైనను కాకుండ, నిష్కాపట్యమును సత్యమునను పులియని రొట్టెతో పండుగ ఆచరింతము (1 కొరింథీ. 5:6-8).

పస్కా పండుగతో పౌలు రెండు విషయములను పోల్చెను. మొదటిగా, మనము జీవించుట కొరకు రక్తము కార్చిన పస్కా బలిపశువు యేసు. రెండవదిగా, క్రైస్తవులు

“వేడుక” యొక్క పులియని రొట్టెలు (క్రైస్తవ జీవితము); మరియు పాపమును పులిసిన పిండికి బదులుగా క్రైస్తవ లక్షణములను ప్రదర్శించాలి.

3. ప్రభుభోజనము. క్రైస్తవ యుగములో, ప్రభుభోజనము యూదుల పండుగైన పస్కాతో పోల్చబడింది. (a) అది పస్కా విందు సమయములో ఆరంభమాయెను. (b) పాల్గొనేవారు రొట్టె మరియు ద్రాక్షారసమును పంచుకొంటారు. (c) గతములో జరిగిన రక్షణ కార్యమును జ్ఞాపకము చేయుట కొరకు ఇది చేయబడుతుంది. పస్కా అనునది బానిసత్వము నుండి ఇశ్రాయేలీయులను దేవుడు విడిపించిన కార్యమును జ్ఞాపకం చేస్తుంది, అయితే ప్రభుభోజనము మాత్రము మన పస్కా బలిపశువైన, క్రీస్తు మరణము ద్వారా పాపము నుండి మానవుడిని దేవుడు విమోచించిన కార్యమును జ్ఞాపకం చేస్తుంది. ఒక వ్యత్యాసం ఏమనగా పస్కా అనేది వార్షిక పండుగ, అయితే సంఘము మాత్రం ప్రతివారము మొదటి దినమున ప్రభుభోజనమును జరిగిస్తుంది. పస్కా అనేది క్రొత్త నిబంధన జ్ఞాపకార్థ వేడుక యొక్క ఒక “ఛాయ”గా (హెబ్రీ. 10:1 చూడండి) ఉందని స్పష్టమౌతుంది. అయితే నిజమైన విషయమేదనగా, “ఛాయ” ఇంక అవసరము లేదు.

4. యూదుల పండుగలకు కొనసాగింపు లేదు. క్రైస్తవులు యూదుల యొక్క పండుగలను ఆచరించాలని క్రీస్తు ఏమైనా చెప్పారా? “చెప్పలేదు” అను సమాధానమునకు మూడు కారణములు. (a) పాత నిబంధన ఆజ్ఞలు అంతరించిపోయానని మరియు వేడుకలను గూర్చిన ఆజ్ఞలు దీనిలో ఇమిడియున్నాయని క్రొత్త నిబంధన గ్రంథము బోధిస్తుంది (కొలస్సీ. 2:14; హెబ్రీ. 8:6-13 చూడండి). (b) ఆ వేడుకలను ఆచరించుటకు దైవిక ప్రేరణ కలిగిన అపొస్తలుల ద్వారా క్రొత్త నిబంధన సంఘము నడిపించబడిందని చెప్పుటకు రుజువేమియు లేదు. అపొస్తలులకు “పరిశుద్ధమైన” ఒకేఒక్క దినమేదనగా వారములో మొదటి దినము, ప్రభువు దినము, ప్రభుభోజనములో పాలుపొందుటకు “రొట్టె విరచుటకు” శిష్యులు కూడుకొనిన దినము (అపొ. 20:7). (c) “పండుగ అమావాస్య విశ్రాంతిదినము అనువాటి విషయములను” గూర్చి వినవద్దని కొలస్సీయులకు 2:16, 17 హెచ్చరిస్తుంది.

5. “క్రైస్తవ” పరిశుద్ధ దినములను గూర్చిన ప్రశ్న. క్రైస్తవ యుగములో, యూదుల వేడుకలను సమాంతరముగా ఉన్నటువంటి పరిశుద్ధ దినములను లేదా క్రైస్తవ వేడుకలను ఆచరించుమని సంఘమునకు క్రీస్తు చెప్పాడా? సంఘము స్థాపించబడిన తరువాత శతాబ్దములలో, పడిపోవడం జరిగింది. క్రైస్తవ్యమును బాహాటంగా ప్రదర్శించినవారు సత్యము నుండి వైదొలగి సంఘము గూర్చి క్రొత్త నిబంధన గ్రంథములో దేవుడిచ్చిన కట్టడలను విడచి తమ సొంత నియమాలను సూత్రాలను స్థాపించుకొన్నారు. ఇది జరిగినప్పుడు, అపొస్తలుల సంఘము యూదా మతములో కనిపించు వేడుకలకు సమాంతరంగా ఉండు పవిత్ర దినముల “క్రైస్తవ” వ్యవస్థను స్థాపించింది. వాటిలో క్రీస్తు జనన వేడుక, శ్రమ దినములు, మరియు పునరుద్దాన వేడుక. క్రీస్తు జనన లేదా పునరుత్థాన వేడుకలను జరుపుకొనుటలో తప్పులేనప్పటికీ, క్రీస్తును అనుసరించాలని నిర్ణయించుకొనిన వ్యక్తులు క్రొత్త నిబంధన - క్రీస్తు - అలాంటి దినములను ఆచరించాలని కోరడం లేదన్న విషయమును అర్థం

చేసుకోవాలి. ఒకేఒక ఆవశ్యకం ఏదనగా పరిశుద్ధులంతా ప్రభుభోజనమును ఆచరించుటకై వారములోని మొదటి దినమందు సమావేశమవ్వాలి.

## ఎల్లవేళలా ఆరాధించుట (అధ్యా. 23)

పరిశుద్ధ జనముగా నివసించుట కొరకు దేవుడు ఇశ్రాయేలీయులను పిలచెను. ఆయనను సంతోషపెట్టుటకొరకై వారు రక్తముచే కడుగబడి, అపవిత్రతకు దూరముగా ఉండి, మరియు ఆయనను అనుదినము ఆరాధించాలి.

నేడు దేవునిని సంతోషపెట్టుటకై ఏమి చేయాలి? సన్యాసత్వం వలన - ఒకరి సొంత శరీరమును నాశనం చేసుకోవడం, తన్నుతాను ఉపేక్షించుకోవడం, మరియు జీవితమును ఉల్లాసపరచే ప్రతిదానిని వదలుకోవడం ద్వారా ఆయన సంతోషపరచబడతాడు అని కొంతమంది నమ్మకం. దేవునిని సంతోషపెట్టడం అంటే ఇతరులను మంచిగా చూడడం అని చాలామంది చెబుతారు. అయితే, అనుదినము దేవునిని ఆరాధించుట ద్వారా ఆయనను సంతోషపెట్టగలము అని కొంతమంది చెప్తుంటారు.

ఖచ్చితంగా, మనము ఇతరులను గౌరవించు పద్ధతిని దేవుడు చూస్తాడు, మరియు ఆయనను ఆరాధించుట అనైతిక చర్యలకు లేదా అనైతిక ప్రవర్తనకు కలిగియుండదు. “అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు” అని యేసు చెప్పెను (యోహాను 4:23). దేవుడు ఆరాధికులను వెదకుచున్నాడు! ఆయన ప్రజల ద్వారా ఆయన ఆరాధించబడాలని ఆశపడుచున్నాడు.

బైబిల్ చరిత్ర ఆరంభం నుండి దేవుడు ఆరాధించబడుచున్నాడు. గనుక లేవీయకాండములో అతని పరిశుద్ధరాజ్యమును గూర్చి నిర్వచించుటను బట్టి మనము ఆశ్చర్యపడకూడదు, ఇశ్రాయేలీయులు ఎల్లప్పుడు ఆయనను ఆరాధించాలని దేవుడు స్పష్టం చేసాడు. వారు ఆరాధించారనినదాని నిశ్చయత కొరకు, ఆయనకు బలులను అర్పించుటకు అనేకమైన ప్రత్యేకదినములను దేవుడు ఏర్పాటు చేసాడు. ఆ ఆరాధన వేడుకలను మనము పరిశీలించినప్పుడు, నేడు దేవుడు కోరుచున్న ఆరాధనకు అవి ఎలా సంబంధము కలిగి ఉన్నాయో చూద్దాము.

## ఇశ్రాయేలీయులు ఆరాధించిన సందర్భాలు

ఈ పాఠములో “ఆరాధన” అనునది దేవునికి అర్పించు గౌరవనియమైన కార్యము లేదా అట్టి కార్యమును చేసిన సందర్భమును సూచిస్తుంది. మనము చేయు ప్రతిది దేవుని మహిమకొరకై అయ్యుండాలి గనుక మన జీవితములన్నియు ఆరాధనగా ఉండాలి. అయితే, నిజమైన దేవునికి గౌరవమును చూపించు కార్యములను జరిగించుటకు మరియు వాటిని గూర్చి ఆలోచించుటకు ఇశ్రాయేలీయులు సహజముగా తమ ప్రతిదిన కార్యములను ప్రక్కనపెట్టి జరుపుకొనిన వేడుకలను గూర్చి మాట్లాడుతున్నాము.

లేవీయకాండము మరియు ఇతర పంచ గ్రంథములను చూచినట్లైతే, ధార్మికామైన కార్యములలో పాలుపొందుతూ ప్రత్యేక సమయములను పాటించాలని దేవుడు ఆయన ప్రజలను నియమించినట్లు మనకు కనిపిస్తుంది. వారు దీనిని తరచు చేసెడివారు: అనుదినము, వారము, నెల మరియు యేడాది. రెండు ప్రత్యేక సంవత్సరములు కూడా తరచు పాటించేవారు.

## అనుదినము

ధార్మిక కార్యములు ఇశ్రాయేలీయుల జాతీయ విధానమును వ్యాపింపజేసేవి. సమాజమునకు ప్రతిగా యాజకులు అనుదినము బలులను అర్పించేవారు, కాని దేవునికి అర్పించుటకు ప్రతిదినము ప్రజలు అదనపు బలులను యాజకుల నొద్దకు తీసుకొచ్చేవారు. ఈ బలులు రాజ్యము యొక్క ధార్మికతను ప్రదర్శించేవి, కాని అవి వ్యక్తులను (వ్యక్తిగత ధార్మికతను) కూడా ప్రదర్శించేవి. ఇశ్రాయేలీయుడు పాపము చేసానని తెలుసుకొనిన ప్రతిసారి, అతడు పాపపరిహారార్థబలిని లేదా అపరాధపరిహారార్థబలిని అర్పించవలసి ఉండేది. అదనంగా, నిబంధన చేసుకున్న వారు, ఏదోఒకదానిని బట్టి దేవునికి కృతజ్ఞులుగా ఉండేవారు, లేదా ఆయన యెడల వారు ప్రేమను కనుపరచుకోవాలనుకొనినప్పుడు దేవునికి సమాధాన బలిని అర్పించేవారు.

ఇలాంటి అర్పణలను అర్పించుట అనునది "ఆరాధన"గా పరిగణించబడుతుందా? ఖచ్చితంగా, అవి దేవునికి గౌరవార్థంగా చేయబడినవే. అవి ఆయనకు కావలి, ఆరాధికుడు అర్పించు భక్తిని పొందుకొనువాడు ఆయన, మరియు అలాంటి అర్పణలను ఆయన ఇష్టపడతాడని బైబిల్ చెబుతుంది. భక్తిగలిగిన ఇశ్రాయేలీయులు అనుదినము భక్తిగలిగిన ఆరాధనలను చేస్తారను రుజువును లేవీయకాండము అందిస్తుంది.[34]

ఇశ్రాయేలీయుల తల్లిదండ్రులకు ఈ హెచ్చరికలు ఇవ్వబడినవని ద్వితీయోపదేశకాండము అదనంగా చెబుతుంది:

> నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటినిగూర్చి మాటలాడవలెను; సూచనగా వాటిని నీ చేతికి కట్టు కొనవలెను (ద్వితీ. 6:6, 7).

ఈ వాక్యభాగము ఆరాధనను గూర్చి మాట్లాడదుగాని ఇశ్రాయేలీయులు భక్తిగల కుటుంబములను కట్టుకోవాలని ఒత్తి చెబుతుంది. దేవునిని గౌరవించడం కేవలం వారములో ఒక్కరోజు మాత్రమే కాదు గాని వారములో ప్రతిదినము!

## వారము

వారి యొక్క అనుదిన ఆరాధనలు మరోప్రక్క, దేవుని ప్రజలు ప్రతివారము ఏడవ దినమున విశ్రాంతిని పాటించాలి. ఇశ్రాయేలీయులు ఆరాధించుటకు పిలువబడిన

ప్రత్యేకదినములకు సంబంధించి లేవీయకాండములో అధ్యాయము 23 ప్రథమమైనది.[35] అధ్యాయము యొక్క ముఖ్యమైన ఉద్దేశము ఇశ్రాయేలీయులు పాటించవలసిన వార్షిక పండుగల పద్ధతిని గూర్చినదైనను, మోషే ధర్మశాస్త్రములో అత్యంత ప్రాముఖ్యమైన దినమును: విశ్రాంతి దినమును (23:3) పునరావృతం చేస్తూ దేవుడు ఆయన హెచ్చరికలను ప్రారంభించెను.

పది ఆజ్ఞలలో ఒకటిగా విశ్రాంతి దినమును గూర్చి ఇచ్చినప్పుడు, కేవలము విశ్రాంతి దినమున మాత్రమే ప్రజలు విశ్రాంతి పొందాలని అని ప్రత్యేకముగా చెప్పబడింది (నిర్గమ. 20:8-11). "విశ్రాంతి" లేదా పని నుండి తాత్కాలిక విరమణ, అనేది లేవీయకాండము 23 ప్రకారము కాదు, ఈ వాక్యభాగము విశ్రాంతి దినమును "పరిశుద్ధసంఘము"గా ("పరిశుద్ధ సహవాసము"; NIV) వర్ణించిన వాస్తవమును బట్టి చూస్తే, విశ్రాంతి దినము అనునది సమాపేశామును అదేవిధంగా విశ్రాంతిని సూచిస్తుంది. మరోమాటలలో, ప్రజలు దేవునిని ఆరాధించుటకు వారమునకు ఒకమారు విశ్రాంతి దినమున సమాపేశమయ్యేవారు. యేసు జీవించినకాలములో ఈ ఆనవాయితీని పాటించెను, తన వాడుక చొప్పున విశ్రాంతిదినమున సమాజమందిరములోనికి వెళ్లెను (లూకా 4:16).

## నెల

లేవీయకాండము 23లో దీనిని గూర్చి చెప్పబడకపోయినప్పటికీ, నెలలో ప్రతి మొదటి దినమందు ఇశ్రాయేలీయులు ప్రత్యేక ఆరాధన దినమును ఆచరించేవారు. ఉత్సవ దినమును గూర్చి సంఖ్యాకాండము 10:10; 28:11-15లో చెప్పబడెను. ఈ వేడుకలో బలులను అర్పించేవారు.

## సంవత్సరము

లేవీయకాండము 23లో ఎక్కువగా సంవత్సరములో ఒకమారు జరుపుకొను ఇశ్రాయేలీయుల యొక్క వార్షిక పండుగలను గూర్చి చెప్పబడింది. అధ్యాయము ఆరు అలాంటి సంఘటనలను గూర్చి మాట్లాడుతుంది (కొన్నిసార్లు పస్కా మరియు పులియని రొట్టెల పండుగ ఒకే పండుగగా ఆచరించబడినప్పటికినీ, మరియు ప్రాయశ్చిత్త దినమనునది పండుగ కాదుగానీ ఉపవాసము).

పస్కా (23:5). మొదటి నెల (Gregorian క్యాలెండర్ ప్రకారము మార్చి/ఏప్రిల్) పద్నాలుగవ దినమున పస్కాను ఆచరించెడివారు. ఐగుప్తు విమోచనను జ్ఞాపకము చేసుకొనునట్లు పస్కా కలసి భుజించుటకు ప్రతి కుటుంబ సభ్యులు తమ ఇండ్లలో కలుసుకొనేవారు. ఇశ్రాయేలీయులు తమ గుమ్మపు ద్వారా బంధకముల మీద రక్తమును చల్లారు గనుక దేవుడు వారు జ్యేష్ఠకుమారులను చంపక "దాటిపోయినప్పుడు" చివరి తెగులుయైనటువంటి జ్యేష్ఠ కుమారుల మరణమును బట్టి వేడుకకు ఆ పేరు వచ్చింది.[36]

పులియని రొట్టెల పండుగ (23:6-8). మొదటి నెల పదిహేనవ దినమున (పస్కా తరువాత దినమున) పులియని రొట్టెల పండుగ ఆరంభమయ్యేది మరియు ఏడవ

దినమున వరకు జరిగేది. దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి విడిపించెననిన జ్ఞాపకార్ధముగా కూడా అది ఉన్నది. ఇశ్రాయేలీయులు తమతో తీసుకొనిన పిండి పులిసేంతవరకు కూడా ఉండకుండా త్వరితముగా ఐగుప్తు విడిచిపెట్టిననిన విషయము నుండి పండుగకు ఆ పేరు వచ్చెను (నిర్గమ. 12:33, 34). అందువలన, వేడుక యొక్క ఏడు దినములు, ఇశ్రాయేలీయులు పులియని రొట్టెలనే తినేవారు. మొదటి దినమున, మరియు ఏడవ దినమున, ప్రజలు "పరిశుద్ధ సంఘముగా" ఏర్పడాలి (లేవీ. 23:7, 8).[37]

ప్రథమ ఫలములు (లేదా కోత లేదా వారములు) (23:15-22). ప్రథమ ఫలముల లేదా కోత పండుగలు పస్కా తరువాత పదిహేను దినములకు జరిగేది (ఏప్రిల్/మే సమయంలో). కోతలోని ప్రథమ ఫలములను మరియు ఇతర అర్పణలను దేవుని యొద్దకు తెచ్చి అర్పిస్తూ ఇశ్రాయేలీయులు గోధుమ పంట ప్రారంభములో వేడుకను జరుపుకొంటారు. "పరిశుద్ధసంఘము" అనునది ప్రథమఫలముల వేడుకతో కలిపి జరుగుతుంది (23:21).

శృంగధ్వనులు (23:23-25). శృంగధ్వనుల పండుగ ఏడవ నెల మొదట దినమున జరుగుతుంది (సెప్టెంబరు లేదా అక్టోబరుతో సమానముగా). ముఖ్యమైన పండుగలలో రెండు పండుగలను ఆచరించు ధార్మికవత్సరము ఏడవ నెల ఆరంభమును సూచిస్తుంది. లేవీయకాండము ప్రకారము, ఏడవ నెలలో మొదటి దినమున ఈ వేడుక జరుపుకొనుచుండగా, ఇశ్రాయేలీయుల పౌర క్యాలెండరులో మొదటి నెలగా పరిగణించబడింది. నేటి దినము వరకు కూడా ఇది Rosh Hashanah, అనగా యూదుల నూతన వత్సరముగా జరుపుకొనబడుతున్నది.[38] శృంగధ్వనుల పండుగ దినమున, దేవునికి అర్పణలు అర్పించబడేవి, మరియు "పరిశుద్ధసంఘము" కూడా సమావేశమయ్యేవారు (23:24, 25).

ప్రాయశ్చిత్త దినము (23:26-32). వార్షిక ప్రాయశ్చిత్త దినము అనునది ఏడవ నెల పదియవ దినమున జరుగుతుంది. గత సంవత్సరములో ప్రజలు చేసినటువంటి పాపముల నిమిత్తము బలులను అర్పించబడేవి. ఇశ్రాయేలీయులు తమను తాము "తగ్గించుకొని" ఈ దినమును పాటించేవారు. వారి మారుమనస్సును చూపించేందుకు ఉపవాసమును కూడా కలిగియున్నదని అర్ధమౌతుంది. (ధర్మశాస్త్రములో ఉపవాసమును కలిగియున్న ఒకేఒక నియమముగా పరిగణించబడుతుంది.) పని నుండి కూడా విరమణను పొందాలని ప్రజలకు ఆజ్ఞాపించబడింది. ప్రాయశ్చిత్త దినమును గుర్చిన నియమములను పాటించుటలో ఎవరైనా తప్పిపోతే, అతడు తీవ్రమైన పరిణామాలకు లోనగుతారు. ఈ ఆచరణ "పరిశుద్ధసంఘము" అని కూడా పిలువబడుతుంది (23:27).

పర్ణశాలలు (లేదా ప్రత్యక్షగుడారము లేదా సమాపేశము) (23:33-43). ప్రాయశ్చిత్త దినమునకు కొద్ది దినముల తరువాత, ఇశ్రాయేలీయులు పర్ణశాలల పండుగను, లేదా ప్రత్యక్ష గుడారముల పండుగను, ఏడవనెలలో పదిహేనవ దినము మొదలుకొని ఎనిమిది రోజులు ఆచరించేవారు. పులియని రొట్టెల పండుగవలె, ఇది వారము రోజులు జరుగుతుంది (పర్ణశాలల పండుగను గూర్చిన హెచ్చరికలు కూడా "ఎనిమిది రోజులు" జరిగేవి అది కాకుండా). "పరిశుద్ధసంఘము" అనేది మొదటి

దినమున మరియు ఎనిమిదవ దినమున జరిగేది (23:35, 36; సంఖ్యా. 29:35 చూడండి); ఆ దినములలో కూడా ప్రజలు విశ్రాంతిని తీసుకోవాల్సిన అవసరం ఉంది. అదనముగా, ఏడు దినముల వేడుకలో ప్రతిరోజు బలులు అర్పించబడేవి. ఈ వేడుక యొక్క ప్రత్యేకత ఏమనగా, ఎడారిలో నలభై యేండ్లు పర్ణశాలలలో నివసించిన విషయమునకు జ్ఞాపకార్థముగా ఇశ్రాయేలీయులు ఏడు దినములు "పర్ణశాలల్లో" లేదా "ప్రత్యక్షగుడారములలో" నివసించాలి (23:42, 43). ఈ వేడుక చివరి కోతను గూర్చి ఉత్సవమును జరుపుకుంటుంది; ఇది "సంవత్సరాంతమందు ఫలసంగ్రహపు పండుగ"గా పిలువబడింది (నిర్గమ. 23:16).

## ప్రత్యేక సంవత్సరములు: విశ్రాంతి సంవత్సరము మరియు హితవత్సరము

ఇశ్రాయేలీయులు ఆచరించవలసిన రెండు ప్రాముఖ్యమైన సంవత్సరములను లేవీయకాండము 25 వివరిస్తుంది. ఒకటి విశ్రాంతి సంవత్సరము.[39] ప్రతి ఏడవ సంవత్సరము, ఇశ్రాయేలీయులు తమ భూమికి విశ్రాంతిని ఇవ్వాలి. ఏ విధమైన పంటను వారు పండించకూడదు, కాని గతము వారు కూర్చుకొనిన విస్తారమైన పంటపై వారు ఆధారపడాలి. సాధారణ పద్ధతిలో పంటను పండించకుండా స్వచ్ఛందంగా పెరిగిన ఆహారాన్ని వారు తినవచ్చును.

మరొక ప్రత్యేక సంవత్సరము హితవత్సరము. ఏడు విశ్రాంతి వత్సరములు జరిగిన తరువాత, ఇది ప్రతి యాభైవ వత్సరమున జరుగుతుంది. హితవత్సరము సమయములో, ప్రజలు విత్తకూడదు లేదా కోయకూడదు. హితవత్సరము యొక్క ప్రాముఖ్యమైన అంశము ఏదనగా భూమిని దానియొక్క అసలైన యజమానికి అప్పగించాలి; కొంతమంది ఇశ్రాయేలీయులు తమ భూమిని అమ్ముకొనినట్లైతే, ఆ భూమియొక్క యాజమాన్యం అసలైన యజమానికి తిరిగి వస్తుంది. ఒక ఇశ్రాయేలీయుడు మరొక ఇశ్రాయేలీయునికి తన్నుతాను బానిసగా అమ్మివేసుకొనినయెడల, హితవత్సరములో అతడు బానిస బ్రదుకు నుండి విమోచించబడతాడు.

ఈ రెండు ప్రత్యేకమైన సంవత్సరములను దేవుడు కోరాడు మరియు అవి ఆయన గౌరవార్థంగా ఆచరించేవారు, కాని అవి ప్రత్యేకమైన ఆరాధనను కోరలేదు. యెహోవా వారి కాలమునకు ప్రభువనియు మరియు భూమికి నిజమైన యజమానుడనియు ఇశ్రాయేలీయులకు జ్ఞాపకము చేయుటకు అవి ఆచరించబడెను.

## సారంశము మరియు ప్రాముఖ్యత

ప్రతిదినము ఆరాధించు రాజ్యముగా ఇశ్రాయేలు రాజ్యము పిలువబడినదని ఈ లేఖనభాగములు మనలను ఒప్పించాలి. పరిశుద్ధ రాజ్యముగా, అద్వితీయ సత్య దేవుడైన యెహోవా ఆరాధనలో పాలుపొందుతూ, ఇతర ప్రజలలో తమ ప్రత్యేకతను దేవుని ప్రజలు ప్రకటించారు. ఇశ్రాయేలీయులను సంవత్సరం పాటుగా గమనించినవారు లేదా ఆకర్షితులగుతారు. అనుదినము, ప్రతివారము, ప్రతినెల మరియు వార్షిక పండుగ దినములలో సమాజము బలులను అర్పించుట వారు

చూస్తారు. ప్రజలు సమావేశం కొరకు వారములో, నెలలో మరియు వార్షిక వేడుక దినాల్లో కూడుకొనే విషయమును వారు చూస్తారు. ఇశ్రాయేలీయులు ఒక రాజ్యంగా ధార్మికతలో శ్రద్ధ కలిగినవారు మరియు తమ దేవునిని ఆరాధించుటలో భక్తి గలిగినవారు అని చెప్తూ వారిని చూచేవారు తమ మాటలను ముగిస్తారు.

బహుశా మరింత ప్రాముఖ్యమైన విషయము ఏదనగా దేవుని ప్రజలుగా చేయబడిన ప్రతి కుటుంబము - నిజానికి ప్రతివ్యక్తి కూడ - దేవునిని ఆరాధించుటకు పిలువబడ్డారు. ఉదాహరణకు, దేవుని హెచ్చరికలను అనుసరించిన ఇశ్రాయేలీయుడు తన సొంత పాపముల కొరకు బలిని అర్పించాడు, సమాధాన బలిని మరియు దహనబలిని యెహోవా కొరకు తీసుకొనివచ్చాడు, ధర్మశాస్త్రము కోరిన అనేకమైన "పరిశుద్ధసంఘము"లో (వాటిలో రెండు మాత్రం ఒక వారము పాటు ఆ వ్యక్తి భక్తిగా దేవునిని ఆరాధించుటను కోరుతుంది) పాలుపొందాడు, ప్రాయశ్చిత్త దినమున ఉపవాసము చేసాడు, మరియు అనుదినము అని పిల్లలకు దేవుని వాక్యమును బోధించేవాడు (ద్వితీ. 6:4-9లోని దేవుని హెచ్చరికల ప్రకారము). మరోమాటలో, ఆయన జీవితము, దేవుని యెడల ఆయనకున్న బాధ్యత చుట్టూ తిరుగుతూ ఉంటుంది.

వాస్తవానికి, దేవుడు ఇశ్రాయేలీయులను ఎలా కోరుకున్నాడో అలా ఉన్నట్లు ఈ చిత్రం వివరిస్తుంది. దేవుని ప్రజలు తరచూ ఈ ఆదర్శమును కోల్పోతారని మనకు తెలుసు. కొన్నిసార్లు ఇశ్రాయేలీయులు సూచించబడిన పండుగలను ఆచరించుటలో విఫలమౌతారు లేదా దేవుని ఆశించిన విధములో నడచుకోలేరు (2 రాజులు 23:22). కొన్నిసార్లు సరైన అర్పణను తెచ్చుటలో వారు నిర్లక్ష్యం చూపిస్తారు (మలాకీ 1:6-12). బలులను అర్పించినంతవరకు వారనుకొనిన పద్ధతిలో జీవించి ఇతరులను బాధించి శిక్షించవచ్చునని వారిలో కొంతమంది ఆలోచిస్తుంటారు (యెషయా 1:10-17).

దేవుని ప్రజలు క్రమం తప్పకుండ ఆయనను ఆరాధించుచు ప్రత్యేకముగా ఉండాలను సత్యమును ఈ వైఫల్యాలు రద్దు చేయలేవు. ఇతరులను సరైన పద్ధతిలో చూడడం వారికి ప్రాముఖ్యం, కాని అది చాలదు: ఇశ్రాయేలీయులు తరచు ఆయనను గౌరవించు కార్యములలో నిమగ్నమవ్వాలి అని దేవుడు కోరాడు.

## ఇశ్రాయేలీయుల యొక్క ఆరాధన నుండి క్రైస్తవులు ఏమి నేర్చుకోగలరు

ఇశ్రాయేలీయుల యొక్క ప్రత్యేక దినములు, కాలములు, సంవత్సరములను అధ్యయనము చేయడం మనము యూదులు పాటించవలసిన అవే దినములు పండుగలు ఆచరించాలని ఆలోచించేలా చేయకూడదు. ఆ దినములన్నియు మోషే ధర్మశాస్త్రములో భాగము, ఆ ధర్మశాస్త్రము తొలగించబడినది (గలతీ. 3:23-25; కొలొస్స. 2:14). అది ఇక మీదట బాధ్యత కలిగియుండదు.

ఈ కాలములో చాలామంది ప్రజలు పాత నిబంధన ఆజ్ఞలు పస్కా పండుగ గుడారాల పండుగ వంటి పండుగలు పాటించుట నుండి క్రైస్తవులు స్వంతంత్రులు అని అంగీకరించుదురు. అయితే, ఒక భావనలో, క్రీస్తును అనుసరించుచున్నామని చెప్పు కొంతమంది క్రైస్తవులు, విశ్రాంతి దినము పాటించాలని; మరియు ఒక సాధారణ

నమ్మకం “క్రైస్తవ విశ్రాంతిదినము” అనగా వారము యొక్క మొదటి దినము ఆదివారము అని ఇంకను ఆలోచిస్తారు. ఈ చిత్రముపై అనేక వాగ్వాదాలు చేయవచ్చు: (1) విశ్రాంతిదినము ఆజ్ఞ పాత నిబంధన ధర్మశాస్త్రములో భాగము, ఆ ఆజ్ఞ దానియొక్క సంపూర్ణత్వములో ఇకపై బాధ్యత కలిగియుండదు.[40] (2) క్రొత్త నిబంధన క్రైస్తవులు, విశ్రాంతి దినమున కాకుండ, ప్రభువు దినమున, వారము యొక్క మొదటి రోజున, ఆరాధించాలని కోరుతుంది (అపొ. 20:7; 1 కొరింథీ. 16:1, 2; ప్రకటన 1:10). అది క్రైస్తవుల కొరకు పేరుచేయబడిన ఏకైక ప్రత్యేకదినము. (3) క్రొత్త నిబంధన యూదు విశ్రాంతిదినమును వారము యొక్క మొదటి రోజునకు కాకుండా, పరలోకములో మన అంతిమ విశ్రాంతితో పోల్చుచున్నది (హెబ్రీ. 4:1-11). (4) విశ్రాంతిదినము యొక్క ప్రాథమిక అవసరత, ఏ పనియు చేయకుండ విశ్రాంతి కొరకు. క్రొత్త నిబంధనలో అ ఆజ్ఞ పునరావృతం చేయబడలేదు, మరియు ఖచ్చితముగా ప్రభువు దినమునకు సంబంధించిన అవసరతల యొక్క ఒక భాగము కాదు.[41]

పాత నిబంధననలో వార్షిక పండుగ దినములలో, దేవుడు మనలను క్రైస్తవ యుగములో ప్రత్యేక మతపరమైన విశ్రాంతిదినములను పాటించాలని కోరుచున్నాడు గనుక మనము దానిని ముగించకూడదు. ఈరోజు, ఒక మతపరమైన ఆరాధన అవసరమైన ఏకైక ప్రత్యేక దినము వారము యొక్క మొదటి రోజైన ప్రభువు యొక్క దినము. క్రైస్తవులు అదనపు దినములలో ఆరాధించుటకు ఎంపిక చేసికోవచ్చు; సమాజములు ఏయే ఇతర దినములు వారు ఆరాధించుటకు కూడుకొనగలరో నిర్ణయించుకోవచ్చు. అయితే, ఏ సంఘము లేక వ్యక్తి క్రైస్తవులు ఇతర “పరిశుద్ధ దినములు” (క్రిస్మస్ లేక ఈస్టర్ వంటివి) ఇశ్రాయేలీయులు వారి దేవుడు-ప్రతిష్ఠించిన పండుగ దినములు పాటించునట్లు తప్పక పాటించాలని నిర్దేశించుటకు హక్కు లేదు.

## క్రమముగా ఆరాధించుట యొక్క ప్రాముఖ్యత

ఈరోజు సంఘమునకు వెళ్ళేవారిలో అనేకమంది క్రైస్తవుల సహవాసము యొక్క ప్రాముఖ్యతను గుర్తించుటకు విఫలమగుచున్నారు. సమాజముగా ఆరాధించుట ఒక అవసరత. ఒకవేళ మనము నూతన నిబంధన సంఘము యొక్క ఉదాహరణ అనుసరిస్తే, మనము క్రమముగా ఆరాధిస్తాము. మొదటి-శతాబ్దపు క్రైస్తవులు “అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి” (అపొ. 2:42; KJV). వారు వారము యొక్క మొదటి రోజున మరియు ఇతర సందర్భములలో వారు కూడుకొనుచుండిరి. ఇంకా, క్రొత్త నిబంధన మనము “కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానకూడదు” అని ఆజ్ఞాపించుచున్నది (హెబ్రీ. 10:25). ఒకవేళ సంఘము క్రమముగా కూడితే, ఉదాహరణకు, ఒక భక్తుడు అనారోగ్యము వలన ఆ కూడికలకు హాజరవ్వకపపోతే, అప్పుడు ప్రతి భక్తుడు తప్పక హాజరవ్వాలి.

ఆరాధన కేవలం ఒక అవసరత మాత్రమే కాదుగాని, అది ఒక ఆధిక్యత కూడ. దేవుడు మనకు ఆయన సన్నిధిలోనికి వచ్చుటకు ఆయనకు స్తుతి అర్పించు

అవకాశముతో దీవించియున్నాడు. మనము సహవాసమునకు *ఆయన కోరుకొన్నాడు గనుక* తప్పక హాజరవ్వాలి, ఎందుకంటె మనము ఆయన ముందుకు కృతజ్ఞత అర్పణతో వచ్చు దేవుని యొక్క ప్రజలుగా ఉండుటకు అధికారమియ్యబడియున్నాము.

మన క్రమ ఆరాధన మన సమాజపు కూడికలకు పరిమితమవ్వకూడదు. వ్యక్తిగతంగా, మరియు ఒక కుటుంబ బృందముగా, దేవుని వాక్యమును మనము పాడి ప్రార్థించి మరియు చదవాలి. ఇశ్రాయేలీయుల యొక్క ఆరాధన క్రియలు నిర్దేషించబడిన సమయాలకు కాలాలకు పరిమితమవ్వలేదు, అలాగే మనవి అవ్వకూడదు. క్రైస్తవ కుటుంబాలు దేవునిని అనుదినము స్తుతించి కృతజ్ఞత అర్పించాలి.

ఈరోజు సంఘములో, మనము ఆరాధన యొక్క ప్రాముఖ్యతను ఉద్ఘాటించవలసిన అవసరం ఉన్నది. మనము వేషధారణ, మనుష్యులు చూచునట్లు ఆరాధించుటకు వ్యతిరేకముగా బోధించాలి (మత్తయి 6:1). దేవుని యొక్క మంచి సంతోషమును ఒకవేళ ఆరాధించువాడు నీతిగా జీవించుటకు తన శ్రేష్ఠమైన దానిని చేయకపోతే ఆరాధన దానికి హామీ ఇవ్వదని నొక్కిచెప్పాలి. పాత నిబంధన సమయములలో ఒక ఇశ్రాయేలీయుడు క్రమముగా ఆరాధించకుండ దేవునిని సంతోషపరచలేని విధముగానే, అలాగే క్రొత్త నిబంధన సమయములలో ఒక క్రైస్తవుడు క్రమముగా ఆరాధించకుండా దేవునిని సంతోషపరచలేడని మనము బోధించవలసిన అవసరమున్నది.

## ఆరాధన యొక్క అర్థము మరియు ఉద్దేశము

ఇశ్రాయేలు యొక్క ఆరాధన నుండి మనము కనీసం ఏడు సత్యములు నేర్చుకొనగలము.

1. మనము దేవునిని ఆరాధించుచుండగా, మిగిలిన లోకము నుండి వేరుపరచబడిన ఒక సమాజమును మనము సృష్టించుచున్నాము. ఇశ్రాయేలీయుల యొక్క విశ్రాంతి దినము పాటించుట, అలాగే పండుగలను ఆచరించుట, దానిని ఇతర దేశముల నుండి వేరుపరచినది మరియు పరిశుద్ధముగా ఉండుటకు దేవుని చేత పిలువబడిన ఒక ప్రత్యేక ప్రజలుగా దానికదే దానియొక్క అవగాహనను మెరుగుపరచినది. సమాధానబలి యొక్క భాగములను ఆరాధికులు కలిసి భుజించి, వారిని దగ్గరచేసిన ఒక రకమైన సహవాస భోజనమును ఆనందించుచున్నారు. అదేవిధంగా, మనము సంఘముగా కలిసికొనినప్పుడు, మనము ప్రపంచానికి మనము ఇతరులు అందరి నుండి ప్రత్యేకము అని ప్రకటించుచున్నాము. లోకము నుండి మనము వేరుచేయబడడం గుర్తించుట చేత, మనము కలిసి దగ్గరగా జతచేయబడతాము. కేవలం ఆరాధన గంటలలో కలిసియుండడం సహోదర స్నేహాలను సృష్టించి బంధాలను నిర్మిస్తుంది. మనము క్రమముగా కలిసి ఆరాధించుచుండగా, వ్యక్తులు ఒక సహవాసముగా, ఒక సమాజముగా, ఒక శరీరముగా మారతారు - క్రీస్తు తన సంఘమును నిర్మించినప్పుడు ఆయన కోరుకొనినది అదియే.

2. ఆరాధన అనగా జ్ఞాపకముచేసికోవడం మరియు నేర్చుకోవడం గూర్చి. ఇశ్రాయేలులో, ప్రజలు ఆరాధించునప్పుడు, దేవుడు లోకమును ఆరు రోజులలో సృష్టించాడని ఏడవ దినమున విశ్రాంతి తీసికొన్నాడని, ఆయన వారిని ఐగుప్తు నుండి విడిపించినప్పుడు వారి జ్యేష్ఠ సంతానమును రక్షించాడని, అరణ్యములో నలభై సంవత్సరములు ఆయన వారిని నడిపించి సంరక్షించాడని జ్ఞాపకము చేసికొనుటకు పిలువబడ్డారు. సంవత్సరములు గతించుచుండగా, ఆరాధన కొరకు ఈ సందర్భాలు తరువాత తరాలు మొదటిగా వారి పితరులు ఏమి అనుభవించారు అనేది నేర్చుకొనుటకు అవకాశాలుగా మారాయి. అదేవిధంగా, మనము కలిసి ఆరాధించునప్పుడు, దేవుని యొక్క కృపగల క్రియలు మరియు అతిముఖ్యముగా మన పక్షముగా సిలువపై యేసు యొక్క మరణము మనకు జ్ఞప్తికి వస్తాయి. మనము దేవుని వాక్యమును ధ్యానించుచుండగా, ఇశ్రాయేలీయులు వేడుకచేసుకొనిన అవే గొప్ప సత్యములు గూర్చి, అలాగే మన స్వంత సమయాలలో దేవుడు మన కొరకు చేసిన ఇతర ఆశ్చర్య కార్యాలను మనము నేర్చుకొంటాము.

3. ఆరాధన అనగా స్తుతించుట మరియు దేవునికి కృతజ్ఞత చెప్పడం గూర్చి. ధర్మశాస్త్రము క్రింద ఆరాధన కొరకు సందర్భాలు చాలా కాలం క్రితం కేవలం దేవుని యొక్క గొప్ప క్రియలను జ్ఞాపకము చేసికోవడం మాత్రమే కాదుగాని, దేశము కొరకు దేవుడు ఈమధ్య చేసినది గుర్తించడం కూడ. ప్రజలు దేవుడు వారి కొరకు గతములో చేసిన దానిని గుర్తించడం మాత్రమే కాదుగాని, అలాగే ఆయన వారిని సమృద్ధియైన పంటలతో దీవించుట కొనసాగించాడు అని కూడ గుర్తించారు. బలులు అర్పణలు ఆయనకు కృతజ్ఞత చెల్లించుటకు, ఆయనను స్తుతించుటకు, ఆయన నామమును ఘనపరచుటకు దేవునికి ఇవ్వబడినవి. పరిశుద్ధ సంఘములు ఆయనను ఘనపరచాయి. అలాగే, మన "పరిశుద్ధ సంఘములలో" ఆయన దీవెనల కొరకు దేవునికి కృతజ్ఞత అర్పించాలి మరియు ఆయన మంచితనము గొప్పతనము కొరకు ఆయనను స్తుతించాలి!

4. ఆరాధన అనగా ఇవ్వడం గూర్చి. ఇశ్రాయేలీయుల చేత అర్పించబడిన బలుల యొక్క ప్రాథమిక గ్రహీత దేవుడు; ఆయనకు వారు ఒక పరిమళ - సువాసన ద్రవ్యము. ప్రజలు ఆరాధించునప్పుడు, వారు దేవునికి అర్పించారు. అలాగే వారు ఇతరులకు కూడ ఇచ్చారు; కొన్ని అర్పణలు యాజకులకు కేటాయించబడినవి, కొన్ని కుటుంబము స్నేహితులతో పంచుకొనబడినవి. మనము దేవునికి స్తుతి మరియు ఒకరికి ఒకరు ప్రోత్సాహం ఇస్తాము. మనము అలాగే మన ధనములో, మనకు తగినది కూడ ఇస్తాము (1 కొరింథీ. 16:1, 2). మనము చేసినప్పుడు, మనము దేవునికి అలాగే ఇతరులకు ఇస్తాము, ఎందుకనగా సంఘమునకు మనము విరాళముగా ఇచ్చు ధనము మంచి పనులకు సువార్తకు వాడబడుతుంది.

5. ఆరాధన అనగా పాపములను ఒప్పుకొనుట మరియు క్షమాపణ కోరుట గూర్చి. ఒక ఇశ్రాయేలీయుడు అతడు పాపము చేశాడని గ్రహించినప్పుడు, అతడు తన పాపమును ఒప్పుకొని దేవునికి ఒక అర్పణ తీసుకుని రావాలి. ఆ అర్పణ యొక్క అతని ప్రదర్శన ఆరాధన, మరియు దాని ద్వారా అతడు క్షమాపణను పొందుతాడు. ప్రాయశ్చిత్త దినము అంతయు క్షమాపణ పొందడము గూర్చియే. ఉపవాసము ద్వారా,

దేవుని యొక్క ప్రజలు క్షమాపణ కొరకు వారి అవసరత ఒప్పుకొన్నారు; వారు పాపులని గుర్తించారు. ఈరోజు యొక్క ఆరాధనలు అంత స్పష్టముగా పాపములను ఒప్పుకొనుట క్షమాపణ పొందుట గూర్చి కాకపోవచ్చు; కాని మనము ఆరాధనలో ప్రార్థించినప్పుడు, మనము కూడ పాపములను ఒప్పుకొని క్షమాపణ కొరకు అడుగుతాము. దేవుడు విని మన ప్రార్థనలకు జవాబిస్తాడని ఒకవేళ మనము నమ్మితే, అప్పుడు ఆరాధన నుండి మనము క్షమించబడి ఇంటికి వెళ్తామని నమ్మాలి.

6. ఆరాధన అనగా దేవునికి మన సమర్పణ పునరుద్దీకరించడం గూర్చి. ఒక ఇశ్రాయేలీయుడు యెహోవాకు ఒక దహనబలిని ఇచ్చినప్పుడు, ఆ బలిపీఠముపై పూర్తిగా దహించబడినది, అతడు తననుతాను యెహోవాకు సంపూర్ణముగా అర్పించుచున్నాడని అతడు సూచిస్తాడు. అదేవిధంగా మనతో కూడా అది సత్యము: ఆరాధన పునరుద్ధరణ యొక్క ఒక సమయముగా ఉండాలి, "గతములో, నేను ఉండవలసినంత సమర్పణతో నేను ఉండకపోవచ్చు; కాని ఇక్కడ ఇప్పుడు నా సమస్తము యేసుకు ఇచ్చుటకు, నా శరీరమును ఒక 'సజీవ యాగము'గా అర్పించుటకు నేను చేయగలినంత చేయుదును" (రోమా. 12:1 చూడుము). ప్రతి ఆరాధన సమయమును క్రీస్తు ప్రయోజనం కొరకు ఒక నూతన సమర్పణతో మనము విడిచిపెట్టాలి.

7. ఆరాధన అనగా ఆనందించుట. ఇశ్రాయేలు యొక్క గొప్ప పండుగలు వేడుక సమయాల యొక్క గొప్ప ఆనందము. అదేవిధంగా, ఆరాధన కొరకు సందర్భాలను దేవుని ముందుకు వచ్చి ఆయన నామమును స్తుతించుటకు అవకాశాలుగా చూడాలి. ఆరాధించుటకు మనకు అవకాశము ఉన్నందుకు మనము సంతోషించాలి. మన వైఖరి ఆ కీర్తనాకారుని వలె ఉండాలి: "యెహోవా మందిరమునకు వెళ్లుదమని జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని" (కీర్తనలు 122:1).

*ముగింపు.* పాత నిబంధనలో దేవుని యొక్క ప్రజలు ఆయనను క్రమముగా ఆరాధించారు. క్రైస్తవులమైన మనము ఇంకా ఎంత ఎక్కువగా ఆయనను ఆరాధించుటకు ఒత్తిడి కలిగియుండాలి, ఎందుకంటె మన రక్షణను తెచ్చుటకు ఆయన చేసిన దానిని గూర్చి మనము ఒక గొప్ప జ్ఞానము కలిగియున్నాము? ప్రదర్శన కొరకు - ఆయనను వేషధారణగా మనము ఆరాధించవద్దు - కాని ఆయనను క్రమముగా, తీక్షణముగా, ఉత్సాహముగా, గౌరవముతో, నిరంతరము ఆరాధించుదము. అప్పుడు మనము నిజానికి దేవుని యొక్క పరిశుద్ధ దేశముగా మారుదము.

Coy D. Roper

---

సూచనలు

[1]Christopher J. H. Wright, "ఈ అధ్యాయము, [ద్వితీయోపదేశకాండము] 16 వలె, ఒక అభిషేకించబడని వ్యక్తి యొక్క కాలెండరు. (Christopher J. H. Wright, "Leviticus," in *New Bible Commentary: 21st Century Edition*, ed. D. A. Carson, R. T. France, J. A. Motyer, and G. J. Wenham [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994], 151.) ఈ చిత్రము సవరించబడ వలసిన అవసరం ఉన్నది, ఎందుకంటె సూచనలలో కొన్ని ప్రాధమికంగా

యాజకులకు అన్వయించబడినట్లు కనబడవచ్చు - లేవీయకాండము 23:18, 19 మరియు ప్రత్యేక దినములను "ప్రకటించు" ఆజ్ఞలు వంటివి. [2]క్రొత్త నిబంధనలో, ఈ పండుగ "పెంతుకొస్తు" గా తెలియును (అపొ. 2:1). [3]ఇతర పాత నిబంధన ప్రకరణలు కూడ ఇశ్రాయేలు యొక్క సంవత్సరీక పండుగ దినములను మరియు/లేక చర్చిస్తాయి (నిర్గమ. 12; 13; 23:14-17; 34:18-23; సంఖ్యా. 28; 29; ద్వితీ. 16:1-17). నెలల ఆరంభ ఉత్సవము - నెలనెల అవసరమైన పండుగ తొలగించబడినది (సంఖ్యా. 10:10; 28:11-15). తరువాత మొదలైన రెండు పండుగలు: పూరీము పండుగ (ఎస్తేరు 9:18-32) మరియు ప్రతిష్ఠిత పండుగ (యోహాను 10:22). తరువాత పండుగ, "దీపముల పండుగ" లేక "హనుక్క" గ కూడ పిలవబడుతుంది అది పాత క్రొత్త నిబంధన మధ్య కాలమున మొదలైనది. [4]ఈ వ్యాఖ్య James Burton Coffman చేత, అలాగే ఇతర వ్యాఖ్యాతల చేత చేయబడినది. (James Burton Coffman, *Commentary on Leviticus and Numbers* [Abilene, Tex.: A.C.U. Press, 1987], 213.) [5]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1977), 417. [6]John E. Hartley, *Leviticus*, Word Biblical Commentary, vol. 4 (Dallas: Word Books, 1992), 375. [7]"పరిశుద్ధ ఉత్సవములు" బదులుగా, ఇతర సంస్కరణలు "పరిశుద్ధ సమాజములు" (NIV), "పరిశుద్ధ పండుగలు" (NJPSV), "పరిశుద్ధ కూడికలు" (NCV) కలిగియున్నవి. CEV "మీరు కూడివచ్చి నన్ను ఆరాధించుటకు నేను నిర్దిష్ట సమయములను మీ కొరకు ఏర్పాటు చేసియున్నాను" అని కలిగియున్నది. Gordon J. Wenham 23:2, "ఇశ్రాయేలీయులతో మాట్లాడి ఇట్లనుము, యెహోవా నియామక కాలములు నీవు పిలుచునప్పుడు, అవి పరిశుద్ధ సంఘములు; ఇవి నా కూడికలు" అని అనువదించాడు. (Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979], 297.) [8]తరువాత సంవత్సరములలో యూదులు విశ్రాంతి దినమును కలిసి కూడుకొను ఒక సమయముగా పాటించుట క్రొత్త నిబంధన నుండి స్పష్టము. యేసును గూర్చి, లూకా, "తన వాడుక చొప్పున విశ్రాంతిదినమందు సమాజమందిరములోనికి వెళ్లి, చదువుటకై నిలచుండెను" అని వ్రాశాడు (లూకా 4:16). [9]హెబ్రీ పదము "కనుచీకటి" (בֵּין הָעַרְבָּיִם, *బెయిన్ హార్బయిమ్*) అక్షరాల "రెండు సాయంత్రముల మధ్య" అని అర్థము అని అనువదింపబడినది. [10]మొదటి మాసమునకు బబులోను నామము "నీసాను." బబులోను నిర్బంధము తరువాత వ్రాయబడిన పాత నిబంధన గ్రంథములలో ఈ పదము ఉపయోగించబడినది (నెహెమ్యా 2:1; ఎస్తేరు 3:7).

[11]యేసు తన శిష్యులతో కలిసి పస్కా భోజనము తినిన తరువాత సిలువవేయబడెను (మత్తయి 26:17). ఈరోజు కూడ, యూదులు పస్కా మరియు లేవీయకాండము 23లో వర్ణించబడిన ఇతర పండుగలను ఆచరిస్తారు. [12]పులియని రొట్టెల పండుగ సమయములో అర్పించవలసిన బలుల గూర్చి, సంఖ్యాకాండము 28:17-25 చూడుము. [13]23:39లో చేసిన వ్యత్యాసమునకు ఒక సాధ్యమైన మినహాయింపు చేయబడినది, అది పర్ణశాలల పండుగకు సంబంధించి "మొదటి దినమున అలాగే ఎనిమిదవ దినమున విశ్రాంతి" గూర్చి మాట్లాడుతుంది. అయితే, ఈ పదము పండుగ దినములలో చాలా వరకు "శ్రామిక పని" నిలిపివేయబడినది అనే సిద్ధాంతమును తొలగించదు. ఏవిధమైన "శ్రామిక పని" చేయకుండా ఉండడం ఏ రకమైన పని చేయకుండా దూరముగా ఉండుట ఒకరు ఒక "విశ్రాంతి దినము" కలిగియుండుటకు ఫలితమిస్తుంది. [14]Wright, 151. [15]ఒక ప్రత్యామ్నాయ చిత్రము ఈ క్రియలు ఇశ్రాయేలీయుల అందరి పక్షముగా కేవలం ఒకసారి చేయాలని, కేవలం ఒక పన "అల్లాడించి" ఇశ్రాయేలీయుల యొక్క పంట కాలము యొక్క ప్రథమ ఫలములన్నియు ప్రదర్శించుటకు కేవలం ఒక గొర్రె అర్పింపబడాలి అని కలిగియున్నది. [16]ఒక "ephah" దాదాపు ఒక బుషెల్. [17]ఒక "hin" దాదాపు ఒక గాలన్. [18]Robert P. Gordon, "Leviticus," in *The New Layman's Bible Commentary*, ed. G. C. D. Howley, F. F. Bruce, and H. L. Ellison (Grand Rapids,

Mich.: Zondervan Publishing House, 1979), 232. [19]Karen Randolph Joines, "Feasts and Festivals," in *Mercer Dictionary of the Bible*, ed. Watson E. Mills (Macon, Ga.: Mercer University Press, 1991), 297. [20]లేవీయకాండము 23:11, 15 యొక్క "విశ్రాంతిదినము" యొక్క మూడు ఇతర దృశ్యములు Hartley చేత చర్చించబడినవి: (1) కొందరు అది పులియని రొట్టెల పండుగ యొక్క మొదటి దినమును సూచిస్తుంది, అది ఒక "విశ్రాంతిదినము" అయివుండి దానిలో అది సాధారణముగా వారము యొక్క ఏడవ దినము కానప్పటికీ అది ఒక "గంభీరమైన విశ్రాంతి దినము." (2) ఇతరులు ఈ సూచన పులియని రొట్టెల పండుగ తరువాత రోజు, అనగా మాసము యొక్క ఇరవై-రెండవ రోజు అని ఆలోచిస్తారు. (3) మరియొక దృశ్యము అది పులియని రొట్టెల పండుగ వెంటనే వచ్చు విశ్రాంతిదినము. (Hartley, 385-86.)

[21]పులియని రొట్టెల పండుగ ఎల్లప్పుడు మాసము యొక్క పదిహేనవ దినమున ఆరంభమవుతుంది, అందువలన అది వారము యొక్క ఏ దినమందైన ఆరంభమవవచ్చు; కాని, అది ఏడు రోజులు ఉండుట వలన, అది ఎల్లప్పుడు ఒక విశ్రాంతిదినమును కలిగియుంటుంది. ఇక్కడ అనువదింపబడిన దానికి అనుగుణంగా, వారముల పండుగకు ఆరంభము విశ్రాంతి దినము తరువాత మొదలవవచ్చు. [22]వారముల పండుగ ఎల్లప్పుడు వారము యొక్క అదే దినమున వచ్చు ఏకైక సంవత్సరీక పండుగ. ఎందుకంటె అది "ఏడవ విశ్రాంతి దినము తరువాత రోజున" ఆచరింపబడాలి (23:16), అది ఎల్లప్పుడు వారము యొక్క మొదటి రోజున ఆచరింపబడుతుంది. [23]ఒక అర్పణగా రెండు రొట్టెలను తీసికొనిరావడం ప్రతి ఇశ్రాయేలీయునికి సాధ్యముగా ఉంటుండగా, సమాజము మొత్తము నుండి ఒక ప్రదర్శన అర్పణగా రెండు రొట్టెల ఒక గుంపును అర్పించడం వలె ఉంటుంది. [24]Gleason L. Archer, Jr., *A Survey of Old Testament Introduction*, rev. and exp. (Chicago: Moody Press, 1994), 259-60. [25]ఇశ్రాయేలీయులు నెల ఆరంభ పండుగను మాసము యొక్క మొదటి రోజున ఒక ప్రత్యేక పరిశుద్ధ దినముగా కూడ పాటించారు అనే వాస్తవమును లేవీయకాండము అయినప్పటికీ ప్రస్తావించలేదు (సంఖ్యా. 10:10; 28:11-15 చూడుము). [26]"బూరలు" అనే పదము హెబ్రీ వాక్యములో కనుగొనబడదు (NASBలో అది ఇటాలిక్స్ లోనున్నది), కాని "ఊదడం" అనేది బూరలు ఊదడం అనే దానిలో కొంచెము లేక అసలు అనుమానం లేదని సూచిస్తుంది. [27]23:24 లో, హెబ్రీ పదము שַׁבָּתוֹן (షబ్బాతోన్) అక్షరాల అర్థము "విశ్రాంతి దిన విశ్రమము." [28]ఈ పండుగకు సంబంధించి ఇతర సూచనల కొరకు సంఖ్యాకాండము 29:1-6 చూడుము. [29]పాత నిబంధనలో ప్రాయశ్చిత్త దినము కనబడు ఏకైక ప్రదేశము లేవీయకాండము 25:9. [30]వచనము 32 "విశ్రాంతిదినము" అనే పదము కొన్నిసార్లు వారము యొక్క ఏడవ దినము కాకుండా మరియొక దినమును సూచించుటకు ఉపయోగిస్తారని విశదీకరిస్తుంది. అది ప్రాయశ్చిత్త దినమును సూచించుటకు వాడబడేది ఎందుకంటె ఆ ప్రత్యేక దినమున ప్రజలు విశ్రాంతి దినమున విశ్రమించునట్లు విశ్రమించుదురు.

[31]23:39లో, హెబ్రీ పదము షబ్బాతోన్ యొక్క అక్షరాల అర్థము "విశ్రాంతిదిన విశ్రమము." [32]"ఏడు దినములు పర్ణశాలలో నివసించుట" యొక్క అవసరత ఆ అంశము చేత అర్హతపొందుతుంది: "ఇశ్రాయేలులో పుట్టినవారందరు" (23:42). కేవలం ఇశ్రాయేలీయులు మాత్రమే పర్ణశాలలో ఏడు దినములు నివసించాలి, మరియు అక్కడ నివసించు పరదేశులు కాదు. ఈ అర్హత పస్కాను భుజించుటకు నిషేధించు ఆజ్ఞ సున్నతిలేని ఏ మగవానికైన అదేవిధంగా ఉంటుంది (నిర్గమ. 12:48). [33]R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980), 217-18. [34]పాత నిబంధన యొక్క ఇతర భాగాలు (కీర్తనలు మరియు చరిత్ర గ్రంథాలు వంటివి), అలాగే క్రొత్త నిబంధన వ్యక్తిగత ఇశ్రాయేలీయులు (లేక యూదులు) వారమంతయు దేవునిని ప్రార్థించుట చేత ఆయనకు కీర్తనలు పాడుట చేత ఆరాధించినట్లు ఆధారాలు అందించినవి. [35]నిర్గమకాండము 23:14-17 మరియు సంఖ్యాకాండము 28; 29ను మోషే ధర్మశాస్త్రము

యొక్క పండుగలకు సంబంధించి ఇతర వాక్య భాగములను జతచేస్తుంది. [36]నిర్గమకాండము 12:42-51 లో పస్కా పండుగను ఆచరించుట కొరకు సూచనలు కనుగొనబడతాయి. [37]నిర్గమకాండము ప్రకారము, ఇశ్రాయేలీయులు "ఆచరించవలసిన" (నిర్గమ. 23:14) మరియు వారు "యెహోవా దేవుని ముందు కనబడలసిన" (నిర్గమ. 23:17) మూడు పండుగలలో ఒకటి పులియని రొట్టెల పండుగ. మరియొక రెండు ఏవనగా సంవత్సర చివరన "తొలిపంట యొక్క కోతపండుగ" మరియు "ఫలసంగ్రహపు పండుగ" (లేక పర్ణశాలలు లేక గుడారాలు) (నిర్గమ. 23:16). [38]"హెబ్రీ కాలెండర్" పై ఒక జాబితా Coy D. Roper, *Numbers*, Truth for Today Commentary (Searcy, Ark.: Resource Publications, 2012), 559 కనబడుతుంది. [39]విశ్రాంతిదిన సంవత్సరమునకు ఇతర సూచనలు నిర్గమకాండము 23:10, 11 మరియు ద్వితీయోపదేశకాండము 15:1-18లో కనబడతాయి. [40]స్పష్టముగా, క్రొత్త నిబంధన కాలములలో, కొందరు పాత నిబంధన పండుగలను క్రైస్తవులపై విశ్రాంతి దిన ఆజ్ఞను నిర్బంధించాలని ప్రయత్నించుచున్నారు. పౌలు ఈ విషయాలు రాబోవు వాటి ఛాయయేగాని నిజస్వరూపము క్రీస్తులో ఉన్నది అని చెప్పాడు (కొలస్సీ. 2:16, 17).

[41]"విశ్రాంతిదినము" అని పిలువబడే ఒక ప్రత్యేక అధ్యయనము Coy D. Roper, *Exodus*, Truth for Today Commentary (Searcy, Ark.: Resource Publications, 2008), 688-97లో కనబడుతుంది.